ప్రజాశక్తి

బుధవారం 3 జులై 2024 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

పల్నాడు కలెక్టర్‌గా అరుణ్‌బాబు

పల్నాడు నూతన కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ప్రమోషన్‌పై బదిలీ అయిన ఎ.శ్యామ్‌ప్రసాద్, జి.రాజకుమారి

- నంద్యాల కలెక్టరుగా గుంటూరు జెసి రాజకుమారి
- పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టరుగా పల్నాడు జెసి శ్యాంప్రసాద్
- పల్నాడు కలెక్టర్ శ్రీకేష్‌కు పోస్టింగ్ బదిలీ
- కొనసాగుతున్న ఐఎఎస్, ఐపిఎస్‌ల బదిలీల పరంపర

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

పల్నాడు జిల్లా నూతన కలెక్టర్‌గా పి.అరుణ్‌బాబు నియమితులయ్యారు. శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్‌గా ఉన్న అరుణ్‌బాబు బదిలీపై పల్నాడు జిల్లాకు వస్తున్నారు. 2014 ఐఎఎస్ బ్యాచ్‌కు చెందిన అరుణ్‌బాబు ముక్కుసూటిగా వ్యవహరిస్తారనే పేరుంది. శ్రీ సత్యసాయి జిల్లాలో గత ఎన్నికల్లో సమర్ధవంతంగా, వివాదాలేమీ లేకుండా పనిచేశారు.

ఎన్నికల కమిషన్ ఆదేశాలతో పల్నాడు జిల్లా కలెక్టరుగా గత మే నెలలో నియమితులైన శ్రీకేష్ లత్కర్‌బాలాజీరావును ప్రభుత్వం బదిలీ చేసింది. ఇంకా ఎక్కడా పోస్టింగ్ ఇవ్వలేదు. గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ఇద్దరు జాయింట్ కలెక్టర్లు బదిలీ అయ్యారు. గుంటూరు జాయింట్ కలెక్టర్ బి.రాజకుమారి నంద్యాల కలెక్టరుగా నియమితులు కాగా పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.శ్యాం ప్రసాద్ పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్‌గా నియమితులయ్యారు. 2022 ఏప్రిల్ 4న గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టరుగా పనిచేసిన రాజకుమారి గత 27 నెలలుగా రెగ్యులర్ జాయింట్ కలెక్టరుగా ఉన్నారు. అంతకు ముందు ఆమె గ్రామ, వార్డు సచివాలయాల విభాగం జెసిగా పనిచేశారు. దాదాపు మూడేళ్లపాటు ఆమె గుంటూరులో పనిచేశారు. పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ కూడా 2022 ఏప్రిల్ 4న నియమితులయ్యారు. దాదాపు 27 నెలల పాటు ఆయన పల్నాడు జిల్లాలో పనిచేశారు.

గత మూడు నెలల కాలంలో జిల్లాలో ఐఎఎస్, ఐపిఎస్ అధికారుల బదిలీలు పెద్ద ఎత్తున జరిగాయి. ఎన్నికలు పూర్తయిన తరువాత అప్పటి పల్నాడు జిల్లా కలెక్టల్ ఎల్.శివశంకర్‌ను మే 16న ఎన్నికల కమిషన్ బదిలీ చేసింది. ▶ 2లో

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో మోస్తరు వర్షం

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో మంగళవారం సాయంత్రం నుంచి రాత్రి పొద్దుపోయే వరకూ మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. గుంటూరు, నరసరావుపేట, ఫిరంగిపురం, మేడికొండూరు, చిలకలూరిపేట, యడ్లపాడు, ప్రత్తిపాడు మండలాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. కొన్నిచోట్ల పిడుగులు పడ్డాయి. గాలులకు కొన్నిచోట్ల విద్యుత్ సరఫరాకు కొద్దిసేపు అంతరాయం కలిగింది. నరసరరావుపేట పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. గుంటూరు నగరంలోని పలు ప్రాంతాల్లో మోస్తరుగా వర్షం కురిసింది.

నరసరావుపేటలో నిర్వహించిన అంగన్వాడీ లీడల్ల సమావేశంలో మాట్లాడుతున్న సుబ్బరావమ్మ

రాజకీయ వేధింపులు ఆపకుంటే రాష్ట్రవ్యాప్త ఉద్యమం

వార్త మెయిన్‌లో

అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బరావమ్మ

గుండెపోటుకు గురైన అంగన్వాడీకి పరామర్శ

రూ.100 కోట్ల కుంభకోణం

- పచ్చి పప్పు పంపిణీలో గోల్‌మాల్
- గుట్టుచప్పుడు కాకుండా భారత్ డాల్ పథకం
- సిండికేట్‌లో వినుకొండ వ్యాపారులు
- వ్యాపారులతో కుమ్మక్కైన నాఫెడ్ అధికారులు
- డెలివరీ పాయింట్ నుండి అక్రమ తరలింపులు

నరసరావుపేటలోని సివిల్ సప్లయీస్ గోదాములో నిల్వ ఉంచిన పచ్చిశనగలు (ఫైల్)

ప్రజాశక్తి - వినుకొండ

వినియోగదారులకు పప్పు ధాన్యాలను అందుబాటు ధరల్లో ఉంచడం కోసం కేంద్ర ప్రభుత్వం 'భారత్ దాల్' పథకాన్ని ప్రవేశపెట్టింది. భారత్ దాల్ (పచ్చి శెనగపప్పు) ను జాతీయ వ్యవసాయ సహకార మార్కెట్ సమాఖ్య (నాఫెడ్) ద్వారా రిటైల్ అవుట్ లెట్లలో సబ్సిడీ పచ్చిశనగపప్పును విక్రయిస్తారు. నాఫెడ్ ద్వారా తీసుకొచ్చిన పచ్చి శనగలను మిల్లులో ఆడించి పప్పు గా మార్చి ఓపెన్ మార్కెట్లో కేజీ 60 రూపాయలు చొప్పున రిటైల్ విక్రయాలు జరపాలి. దీనిలో భాగంగా దేశవ్యాప్తంగా నాఫెడ్ ఓపెన్ టెండర్ ద్వారా సెనగలను వ్యాపారులకు సరఫరా చేస్తారు. వారు ఆ పప్పును మిల్లులో ఆడించి పప్పుగా మార్చి రిటైల్ షాపుల్లో విక్రయాలు జరిపించి బిల్లులను ఆయా రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా కేంద్రానికి అందించాలి.దీనిలో భాగంగా 2023-24 సంవత్సరంలో రైతుల వద్ద నుండి నాఫెడ్ కొనుగోలు చేసిన పచ్చి శెనగ ను విడతలవారీగా కేంద్ర ప్రభుత్వం సరఫరా చేసింది. గుజరాత్ రాష్ట్రాన్ని చెందిన ఒక వ్యాపారితో పాటు, విశాఖపట్నం, విజయవాడకు చెందిన ఇద్దరు దాల్ వ్యాపారులు పచ్చిశనగపప్పు సరఫరాకై నాఫెడ్ ద్వారా టెండర్ను దక్కించుకున్నారు. వినుకొండ చెందిన ఇద్దరు వ్యాపారులు టెండర్ దార్ల వద్ద ▶ 2లో

కొండమోడులో ఇసుక నిల్వ చేసిన ప్రదేశం

దర్జాగా ఇసుక దోపిడి!

- గత ప్రభుత్వ హయాంలో నిల్వ చేసిన ఇసుక యథేచ్ఛగా తరలింపు
- తెలంగాణ ప్రాంతాలకు టన్ను రూ.750 చొప్పున అమ్మకం
- రాత్రంతా టిప్పర్ల ద్వారా రవాణా

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

ఇసుక సరఫరాలో గత ప్రభుత్వ విధానం వల్ల అక్రమాలకు అవకాశం లభించడంతోపాటు ఇసుక దొరక్క ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. నిర్మాణ రంగంలో ముఖ్యమైన ఇసుక లభ్యమవ్వక అన్ని రకాల పనులూ మందగించాయి. దీంతో కార్మికులు సైతం జీవనోపాధిని కోల్పోయారు.

గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇసుక పాలసీలో భాగంగా ఇసుకను జిసికెసి అనే కంపెనీ ప్రభుత్వం నుండి ఇసుక కాంట్రాక్ట్ తీసుకుని ఇసుక రీచ్‌ల నుండి రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో ఇసుకను ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రదేశంలో ఇసుక డంప్‌లను సంబంధిత కాంట్రాక్టర్‌లు ఏర్పాటు చేయాలి. అదే క్రమంలో పల్నాడు జిల్లా రాజుపాలెం మండల పరిధిలోని కొండమోడులో జిసికెసి కంపెనీ ప్రభుత్వం అనుమతి లేని ఓ రైతు పొలంలో ఇసుకను డంప్ చేసింది. తాజాగా ప్రభుత్వాలు మారడంతో సంబంధిత జిసికెసి కాంట్రాక్ట్ కంపెనీ డంప్ చేసిన ఇసుక సరఫరా నిలిపివేసింది. దీంతో కొంతమంది ఆక్రమార్కులు డంప్ చేసిన ఇసుకను బహిరంగా మార్కెట్‌లో ఇష్టారాజ్యంగా అమ్ముకుంటున్నారు. అధికారులు అందుబాటులో లేకపోవడం, కాంట్రాక్ట్ తీసుకున్న కంపెనీ ప్రవైట్ స్థలంలో ఇసుకను డంప్ చేయడంతో అక్రమార్కులు రాత్రి సమయంలో టిప్పర్ల ద్వారా ఇసుకను అక్రమంగా తరలించినా అడిగేవారు లేకపోయారు. రాత్రి 7 గంటల నుండి ఉదయం 5 గంటల వరకు ఇసుక అక్రమ రవాణా చేసినట్లు స్థానికులు చెబుతున్నారు. ఇసుక డంప్ చేసిన ప్రాంతం నుండి పక్కన ఉన్న ఓ ప్రవైట్ వెంచర్‌లో ఇసుకను తరలించి అక్కడ ▶ 2లో

సమస్యల పరిష్కారం కోసం కృషి

ఎమ్మెల్యే రామాంజనేయులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రత్తిపాడు నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధిపై ప్రతినెలా సమీక్ష చేస్తామని ఎమ్మెల్యే బి.రామాంజనేయులు తెలిపారు. గుంటూరులోని తన కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్య, వైద్య శాఖలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ఖరీఫ్ సీజన్‌లో రైతులకు ఇబ్బంది లేకుండా కాల్వల మరమ్మతులను తక్షణం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. ఇప్పటికే రూ.1.70 లక్షలతో చేపట్టిన పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. పాఠశాలలకు ఉపాధ్యాయులు సకాలంలో వచ్చి విద్యార్థులకు తగిన బోధన చేయాలన్నారు. రహదారుల మెరుగులకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రహదారులు, భవనాల శాఖ, పంచాయతీరాజ్ రహదారుల అభివృద్ధికి కృషి జరుగుతుందన్నారు. గుంటూరు ఛానల్ పొడిగింపు, విస్తరణ పనులు త్వరలో చేపట్టేందుకు కృషి చేస్తున్నట్టు చెప్పారు.ఇందుకు సంబంధించిన రూ.376 కోట్లు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరతామన్నారు. వైసిపి హయంలో ఐదేళ్లపాటు ఈ నిధులు విడుదల చేయలేదన్నారు. పింఛన్ల పంపిణీ తమ నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికి అందించామన్నారు. 28 రకాల పింఛన్ల పంపిణీ పూర్తి చేసినట్టు తెలిపారు. ఐదేళ్ల తరువాత ఒకటో తేదీన పింఛన్లు, ఉద్యోగులకు జీతాలు ఇచ్చామన్నారు.

మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్ రద్దు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఎన్నికల సమయంలో పలు వివాదాలతో పాటు పోలింగ్ రోజున నరసరావుపేట పట్టణంలో వాటిల్లిన పలు హింసాత్మక ఘటనల నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డిపై నమోదైన పలు కేసుల నేపథ్యంలో ఆయన ముందస్తు బెయిల్‌కు దరఖాస్తు చేసుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి బాధితులు పెట్టిన అవినీతి అక్రమాలపై పలువురు బాధితులు కేసులు పెట్టారు. తాజాగా మంగళవారం నరసరావుపేట 13 వ అదనపు జిల్లా న్యాయస్థానం ముందస్తు బెయిల్ పిటిషన్ రద్దు చేస్తున్నట్లు తీర్పు నిచ్చింది. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డిని అరెస్ట్ చేస్తారా ఉన్నత న్యాయ స్థానాన్ని ఆశ్రయిస్తారా అని రాజకీయ వర్గాలలో చర్చ సాగుతోంది. ఇదిలా ఉండగా గుంటూరు రోడ్డులోని సుస్మిత ఆర్థో %డ% ట్రామా కేర్ హాస్పిటల్ లో వైసిపి కార్యాలయం పై అంతస్థులో కుటుంబం తో సహా నివాసం ఉంటున్నారు. ఈ నేపథ్యంలో పోలింగ్ రోజు నుండి నేటి వరకు కూడా హాస్పిటల్ వద్ద పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు.

వివరాలు వెల్లడిస్తున్న డి.ఎస్.పి ఎం రమేష్

ఆరుగురు గంజాయి విక్రేతలు అరెస్టు

ప్రజాశక్తి - తెనాలి : గంజాయి విక్రయిస్తున్న ఆరుగురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేసి వారి నుంచి 1100 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పట్టణ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో డిఎస్పి ఎం రమేష్ వివరాలను వెల్లడించారు. చెంచుపేట పుడా పార్కులో గంజాయి విక్రేతలు ఉన్నట్లు విశ్వసనీయ సమాచారంతో 3 టౌన్ సిఐ ఎస్ రమేష్ బాబు ఆధ్వర్యంలో దాడి చేసి నింది తులను అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో గంగానమ్మపేటకు చెందిన అంగిరేకుల గంగాధరరావు, కొలకలూరు గ్రామానికి చెందిన పల్లెకొండ దుర్గాప్రసాద్, చెంచుపేట ఇందిరానగర్ కాలనీ చెందిన గడ్డం ప్రసాద్, కొలకలూరు గ్రామానికి చెందిన షేక్ సైఫా, పట్టణంలోని ఎడ్ల లింగయ్య కాలనీకి చెందిన అరవపల్లి భువనేశ్వర్, జనవరిపు తేజ ఉన్నారు. నిందితులలో గంగాధరరావు, దుర్గాప్రసాద్ ఇరువురు కలిసి విజయవాడలో గుర్తుతెలియని వ్యక్తి వద్ద గంజాయిని కొనుగోలు చేసి పట్టణంలో విక్రయించేందుకు మిగిలిన నలుగురితో కలిసి లావాదేవీలు జరుపుతుండగా పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. చాకచక్యంగా గంజాయి నిందితులను అరెస్టు చేసిన సిఐ రమేష్ బాబు తో పాటు ఎస్ఐ హైదర్ అలీ, కానిస్టేబుల్ శ్రీనివాసరావు, నరేంద్ర, మురళిని డిఎస్పి అభినందించారు.

దర్జాగా ఇసుక దోపిడి!

(మొదటి పేజీ తరువాయి)

నుండి లారీల ద్వారా తెలంగాణ రాష్ట్రంలోకి పంపుతున్నారని స్థానిక ులంటున్నారు.

టన్ను ఇసుక రూ.750

ప్రస్తుతం ఇసుక సరఫరా లేకపోవడంతో బహిరంగ మార్కెట్‌లో ఇసుక టన్ను రూ.వెయ్యికిపైగా ఉండటంతో ఇసుకకు డిమాండ్ బాగా పెరిగింది. దీంతో పిడుగురాళ్ల, కొండమోడు పరిసర ప్రాంతాల్లోని కొందరు తమకు ఇసుక కావాలంటూ డంప్ చేసిన ప్రాంతం వద్దకు వస్తున్నారు. కొందరు వ్యక్తులు అక్కడకు వచ్చిన వారితో టన్ను ఇసుక రూ.750కు బేరమాడి, వారి ఫోన్ నంబర్లు తీసుకొని రాత్రి సమయాల్లో ఇసుకను సరఫరా చేస్తామని చెబుతున్నారు.

ఇసుక అక్రమ రవాణా గురించి రాజుపాలెం తహశీల్దార్‌ను వివరణ కోరగా ఇసుక డంప్ చేసిన ప్రదేశం ఓ రైతుకు చెందినదని, మైనింగ్ శాఖ అధికారులకు విషయం తెలియజేశామని అన్నారు. మైనింగ్, రెవెన్యూ అధికారులు ఇసుక డంప్ చేసిన ప్రాంతం వద్దకు చేరుకొని ఎంత మేర ఇసుక రవాణా జరిగిందో తెలుసుకుని, స్థానిక రెవెన్యూ అధికారుల ద్వారా పూర్తి వివరాలు సేకరించి చర్యలు తీసుకుంటామని నర్సరావుపేట మైనింగ్ శాఖ ఎడి నళిని తెలిపారు.

రూ.100 కోట్ల కుంభకోణం

(మొదటి పేజీ తరువాయి)

చెందిన ఇద్దరు వ్యాపారులు టెండర్ దార్ల వద్ద నుండి 20 శాతం వాటా కుదుర్చుకున్నారు. టెండర్ దారుల వద్ద నుండి సెనగలను తెప్పించి అనుమతి పొందిన మిల్లులో ఆడించి సెనగపప్పుగా మార్చి రాష్ట్రవ్యాప్తంగా రిటైల్ షాపుల ద్వారా వినియోగదారులకు రాయితీపై పప్పును అందజేయాలి. అని వ్యాపారులు, నా ఫెడ్ అధికారులు కుమ్మక్కై వినియోగదారులను మోసం చేసి కోట్లు కాజేశారు. నాఫెడ్ రైతుల నుండి పచ్చి శనగలు క్వింటా 5వేలకు కొనుగోలు చేసింది. ఓపెన్ టెండర్ నిర్వహించే నాటికి పచ్చి శనగలు బహిరంగ మార్కెట్లో క్వింటా 5500 ఉండగా శనగపప్పు నాణ్యత తగ్గి నాసిరకంగా ఉందని కేంద్ర ఆహార వినియోగదారుల శాఖకు తప్పుడు సమాచారం నాఫెడ్ అధికారులు వ్యాపారులతో కుమ్మక్కై క్వింటా 3300కు టెండర్దారులకు మోసం చేస్తున్నారని డాల్ మిల్లర్స్ వ్యాపారులు అంటున్నారు. ఏడాది మొత్తంగా మూడుసార్లు పచ్చిశనగలను నాఫెడ్ ద్వారా వ్యాపారులు తరలించారని, ట్రిప్పుకు 2500 లారీలు అంటే ఒక్కొక్క లారీ 100 క్వింటాల్ శనగలను దిగుమతి చేస్తారు. శనగలు వ్యాపారులకు ఇచ్చే సమయానికి బహిరంగ మార్కెట్లో క్వింటా 5500 ఉండగా నాఫెడ్ 3300 కు అప్పజెప్పడంతో క్వింటాకు 1800 వ్యాపారులకు లాభం వచ్చిందని, డెలివరీ పాయింట్ నుండి దిగుమతి అయిన పచ్చి శనగలను మిల్లులకు తరలించకుండా అక్కడి నుంచి అటు గాని విక్రయించి కోట్లు దండుకున్నారని వ్యాపారాలు అంటున్నారు. ఇప్పటికి మూడుసార్లు పచ్చి శనగలు నాఫెడ్ నుండి కొనుగోలు చేశారని, వ్యాపారులు సిండికేట్ ద్వారా సుమారు 100 కోట్లకు పైగానే దోచుకున్నారని కొందరు వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వినుకొండకు చెందిన ఇద్దరు మిల్లర్లు సుమారు వంద లారీల పచ్చిశనగను అక్రమంగా విక్రయించి సుమారు 10 కోట్లకు పైగానే దోచుకున్నారని విమర్శలు ఆయా వ్యాపారుల నుండి వినపడుతుంది. వాస్తవాలు వెలుగు చూడాలంటే సివిల్ సప్లై అధికారులు సమగ్ర విచారణ జరిపించి ఆ ఇద్దరు వ్యాపారుల మిల్లులకు సంబంధించిన శనగలు పంపిణీ చేసిన మాసాల్లో కరెంటు బిల్లులను పరిశీలిస్తే అవినీతి వెలుగు చూస్తుందని వ్యాపారులు అంటున్నారు. ఆ ఇద్దరి దాల్ మిల్లర్స్ వ్యాపారుల్లో ఒక వ్యక్తి జాతీయ టిడిపి కార్యాలయం పై దాడి చేసిన వ్యక్తికి మేనమామ కావడం , అప్పటి వైసిపి ప్రభుత్వం అతనికి అనుకూలంగా వ్యవహరించడం వలన కేంద్ర స్థాయిలో లాబీయింగ్ చేసి టెండర్ దారుల నుండి 20% వాటా పొంది అందరు కలిసి సిండికేట్ గా కుమ్మక్కై కోట్లు కొల్లగొట్టారని కొందరు దాల్ వ్యాపారులు అంటున్నారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం, పౌర సరఫరాల శాఖ మంత్రి మిల్లులో కందిపప్పు అక్రమ నిలువలపై తనిఖీలు చేసి చర్యలు తీసుకున్నారు. దీనిలో భాగంగా "భారత్ దాల్" భారీ కుంభకోణం కూడా మంత్రి దృష్టికి వెళ్లడం, ఆయన కేంద్ర ఆహార వినియోగదారుల శాఖకు సమాచారం ఇచ్చినట్లు తెలుస్తుంది. వీరితో పచ్చి శనగలను అక్రమంగా విక్రయించి భారీ అవినీతికి పాల్పడిన వినుకొండలోని ఇద్దరు వ్యాపారులతోపాటు, ఆయా ప్రాంతాల్లోని సిండికేట్ దొంగలు కూడా ఆచూకీ తెలియకుండా వెళ్లినట్లు వ్యాపారుల ద్వారా తెలుస్తుంది. "భారత్ దాల్" అవినీతి కుంభకోణంపై నాఫెడ్ ఉన్నతాధికారులతోపాటు, సివిల్ సప్లై అధికారులు కూడా సమగ్ర విచారణ చేపడితే వందల కోట్ల కుంభకోణం వెలుగు చూసే అవకాశం ఉందని కొందరు దాల్ వ్యాపారులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

పల్నాడు కలెక్టర్‌గా అరుణ్‌బాబు

(మొదటి పేజీ తరువాయి)

దాదాపు 45 రోజుల పాటు ఎక్కడా పోస్టింగ్ ఇవ్వలేదు. తాజాగా ఆయనకు వైఎస్సార్ కడప జిల్లా కలెక్టరుగా పోస్టింగ్ ఇస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్నికల ప్రక్రియ ప్రారంభం అయిన తరువాత శాంతిభద్రతల వైఫల్యం, ప్రధాని సభలో అపశృతులకు బాధ్యతగా ఐజి పాలరాజ్, అప్పటి పల్నాడు జిల్లా ఎస్‌పి రవిశంకర్‌రెడ్డిని బదిలీ చేశారు. రవిశంకర్‌రెడ్డి స్థానంలో పల్నాడు ఎస్‌పిగా నియమితులైన గరికపాటి బిందుమాధవ్‌ను ఎన్నికల పోలింగ్ రోజున, అనంతరం జరిగిన అల్లర్లకు బాధ్యులుగా ఎన్నికల కమిషన్ సస్పెండ్ చేసింది. ఇటీవల ఆయన సస్పెన్షన్‌ను ఎన్నికల కమిషన్ తొలగించినా ఆయనకు ఎక్కడా పోస్టింగ్ ఇవ్వలేదు. ఎన్నికలు పూర్తయిన తరువాత నూతన ప్రభుత్వం ఏర్పాటు నేపథ్యంలో గుంటూరు జిల్లా కలెక్టర్ వేణుగోపాలరెడ్డిని ప్రభుత్వం బదిలీ చేసింది. ఆయన స్థానంలో సీనియర్ ఐఎఎస్ అధికారి ఎస్.నాగలక్ష్మీని నియమించారు. వేణుగోపాలరెడ్డికి ఇంకా ఎక్కడా పోస్టింగ్ ఇవ్వలేదు.

మహిళ మెడలో గొలుసు చోరీ

ప్రజాశక్తి - మాచర్ల

పట్టణం లోని 17వ వార్డులో దేవాల యానికి వెళ్లి వస్తున్న మహిళ చల్లా లక్ష్మీ మల్లేశ్వరి మెడలో గొలుసును గుర్తు తెలియని దుండగుడు లాక్కుని వెళ్లాడు. మంగళవారంరాత్రి 10 గంటల సమయంలో జరిగిన ఈ సంఘటన స్థానికులను ఆందోళన గురిచేసింది.మహిళను వెంబడించిన దుండగుడు ఆమెకు బండిని కొంచెం తగిలించి ఆమె ప్రక్కకు వంగగానే మెడలోని ఐదు సవర్ల నాంతాడు లాక్కొని ద్విచక్ర వాహనంపై వెళ్లిపోయాడు. పోలీసుల కేసు నమోదు చేసి నిందితుడి కోసం గాలింపు చేపడుతున్నారు.

ఉద్యోగ విరమణ చేసిన నాగేశ్వరరావుకు సన్మానం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

మండల విద్యాశాఖలో రికార్డు అసిస్టెంట్ గా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన పిడపర్తి నాగేశ్వరరావును ఎంఈఓ లు లక్ష్మీనారాయణ, వి జయంతి బాబులు అభినందించి సత్కరించారు. సోమవారం కొత్తపేట ఎంఈఓ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో నాగేశ్వరరావు దంపతులను దుస్సాలువ, పూలమాలలతో సన్మానించారు. అనంతరం ఎంఈఓ-1 లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మంచి వ్యక్తి మదుస్వభావి అయిన నాగేశ్వరరావు, పని పట్ల మంచి క్రమశిక్షణ కలిగిన వ్యక్తిగా అందరి మన్ననలు పొందారన్నారు. ఎంఈఓ-2 జయంతి బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరితోనూ స్నేహ సంబంధాలతో మెలిగిన నాగేశ్వరరావు సేవలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. భావి జీవితం ఆనందంతో, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు ఎన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ తాలూకా హైస్కూల్లో 1994 రికార్డు అసిస్టెంట్ గా చేరి 30 సంవత్సరాల సర్వీసును పూర్తి చేసుకోవడం ముదావహమన్నారు. ఫిరంగిపురం డిప్యూటీ తాసిల్దార్ రాజా రమేష్ మాట్లాడుతూ పనిపట్ల నిబద్ధత, క్రమశిక్షణ కలిగిన వ్యక్తిగా నాగేశ్వరరావు కుటుంబంలో సభ్యుడిగా ఉండటం సంతోషంగా ఉందన్నారు. సత్కార కార్యక్రమంలో తాలూకా హై స్కూల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, ఎంఈఓ ఆఫీస్ సిబ్బంది, కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పాల్గొన్నారు.

సత్కారం పొందిన నాగేశ్వరరావు దంపతులతో కుటుంబ సభ్యులు

16న గుంటూరులో ఆశ వర్కర్ల మహాసభ

ప్రజాశక్తి - దుగ్గిరాల

కొత్త ప్రభుత్వం ఆశా కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఈనెల 10వ తేదీన పిహెచ్‌సి సెంటర్లలో నిరసన కార్యక్రమం జరుగుతుందని 16వ తేదీన గుంటూరులో ఆశల మహాసభ జరుగుతుందని ఈ కార్యక్రమాలను జయప్రదం చేయవలసిందిగా సిఐటియు మండల ఉపాధ్యక్షుడు జెట్టి బాలరాజు కోరారు. స్థానిక పిహెచ్‌సి సెంటర్లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సునీత వెంకటేశ్వరమ్మ మాలతి సుకుమారి కుమారి సుజాత తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జెట్టి బాలరాజు

మల్లేశ్వర స్వామివారి సత్రంలో ఆక్రమణలు తొలగింపు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

పెదకాకాని శ్రీ మల్లేశ్వర స్వామివారి దేవస్థానంలో ఆక్రమణలకు గురైన 0.20 సెంట్ల వైశ్యసత్రాన్ని తిరిగి దేవస్థానానికి అప్పగించినట్లు ఆలయ ఉపకమిషనరు, కార్యనిర్వహణాధికారి శ్రీరామ వరప్రసాదరావు తెలిపారు. దేవదాయశాఖ ట్రిబ్యునల్, గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఉత్తర్వులు ప్రకారం మంగళవారము పోలీసుల సహకారముతో ఆక్రమణదారులను ఖాళీ చేయించినట్లు ఈవో తెలిపారు. దేవదాయశాఖ ఉన్నతాధికారుల ఆదేశముల ప్రకారము సత్రంలో భక్తులకు అవసరమైన వసతి సౌకర్యాలపై తదుపరి చర్యలు తీసుకుంటామని ఆలయ ఇఓ వివరాలు వెల్లడించారు.

ప్రభుత్వ వైద్యశాలను సందర్శించిన సర్పంచ్

ప్రజాశక్తి - విజయపురిసౌత్

మాచర్ల మండలం తాళ్లపల్లి ప్రభుత్వ వైద్యశాలను సర్పంచ్ పసుపులేటి బ్రహ్మనాయుడు మంగళవారం సందర్శించారు. పిహెచ్‌సి వైద్యులు చార్లెస్ వెస్లీతో ఆయన

ప్రత్యేకంగా సమీక్షించారు. ప్రస్తుతం డయేరియా సీజనల్ వ్యాధులు ఉన్నందున వాటిపై వైద్యులందరూ అప్రమత్తంగా ఉండి గ్రామస్తులకు అవగాహన కలిగించాలన్నారు. అలాగే డెంగ్యూ మాసోత్సవాలు ప్రారంభం సందర్భంగా పోస్టర్లు సర్పంచ్ బ్రహ్మనాయుడు ఆవిష్కరించారు. నూతనంగా సర్పంచ్ బాధ్యతలు చేపట్టిన బ్రహ్మనాయుడును హాస్పటల్ సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తోటకూర పరమేశ్వరరావు, బట్టు సత్య నారాయణ, నాలం అమర నాగేశ్వరరావు, పగడాల కోటే శ్వరరావు, మ న్నెంకుంట శ్రీని వాసరావు, పసుపులేటి భాను, పంచాయతీ సెక్రెటరీ వెంకట్రా మయ్య, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్ కారుని ధ్వంసం చేసిన గుర్తు తెలియన వ్యక్తులు

ప్రజాశక్తి - మాచర్ల

స్థానిక మున్సిపల్ కమీషనర్ దేవళ్ళ వెంకటదాసుకు చెందిన మారుతి షిఫ్ట్ కారు అద్దాలను మంగళవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. మాచర్ల పట్టణానికి చెందిన దేవళ్ళ వెంకట్‌కు చెందిన కారుని మున్సిపల్ కమీషనర్‌కు బాడుగకు ఏర్పాటు చేయటం జరిగింది. సదరు కారును సోమవారం రాత్రి కార్యాలయ ఆవరణలో పార్కింగ్ చేశారు. ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు ద్విచక్రవాహనంపై వచ్చి మంగళవారం తెల్లవారుజామున లావు రాయితో కారు అద్దాలను ధ్వంసం చేశారు. కార్యాలయంలోని వాచ్‌మెన్ చూసి కేకలు వేయటంతో దుండగులు పారిపోయారు. కమీషనర్ ఈ మేరకు పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సిఐ బ్రహ్మయ్య సంఘటన స్థలానికి వచ్చి వాహనాన్ని పరిశీలించారు. దుండగులను త్వరలోనే పట్టుకుంటామని తెలియజేశారు.

ట్రాఫిక్ రద్దీని క్రమబద్ధీకరించండి

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు తూర్పు నియోజకవర్గంలో వాహనదారులు, ప్రయాణికులకు నిత్యం ట్రాఫిక్ రద్దీ వల్ల ఇబ్బంది కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ పేర్కొన్నారు. మంగళవారం అర్అండ్‌బి, ట్రాఫిక్ పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించి ట్రాఫిక్ రద్దీ నివారణపై

అధికారులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే నసీర్

చర్చించారు. ముఖ్యంగా హిందూ కాలేజీ కూడలి నుంచి బస్టాండ్ వరకు, హిమనీ సెంటర్ నుండి పట్నంబజార్ మీదుగా కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం వరకు, అలాగే పొన్నూరు రోడ్డు, నందివెలుగు రోడ్డులో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. అలాగే గుంటూరు-చీరాల రోడ్డును, గుంటూరు-తెనాలి రోడ్డులో నందివెలుగు రైల్వేగేటు వద్ద ఓవర్ బ్రిడ్జిని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ట్రాఫిక్, ఆర్అండ్‌బి అధికారులు సమన్వయంతో వాహనదారులకు ఇబ్బంది లేకుండా మార్కింగ్ ఇచ్చి ట్రాఫిక్ నియంత్రణ చేపట్టాలని, వారం రోజులలో ఫలితం చూపించాలని అన్నారు.

గ్రామ పంచాయితీ కార్యాలయము, అంగలకుదురు

టెండరు ప్రకటన

గుంటూరు జిల్లా, తెనాలి మండలం, అంగలకుదురు గ్రామపంచాయతీకి ఈ దిగువ షెడ్యూల్‌లోచూపబడిన సామాన్లు సప్లయి చేయుటకు సీలు వేసిన టెండర్లు ఈ దిగువ సంతకం చేసిన వారిచే ది. 6-7-2024 తేదీ శనివారం 3-00 గం.ల వరకు స్వీకరించబడి అదేరోజుసాయంత్రం 3-30 గం.లకు హాజరైన టెండరుదారుల సమోంలో తెరువబడును. టెండరు దాఖలు చేయువారు టెండరు ధరావత్తు చెల్లించి, రశీదు పొంది టెండరుకు జతపరచవలయును. ఇతర వివరములకు ఆఫీసు పనిచేయు వేళల యందు సంబంధిత అధికారులను అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	సప్లయి చేయవలసిన సామాను వివరములు	చెల్లించవలసిన ధరావత్తు రూ॥
1.	2024-25 సం॥నకు పబ్లిక్ హెల్త్ సామానులు సప్లయి చేయుట	రూ.1000/-
2.	2024-25 సం॥నకు మంచినీటి పంపుల విడి భాగములు సప్లయి చేయుట	రూ.1000/-
3.	2024-25 సం॥నకు పిడబ్ల్యుఎస్ సామానులు సప్లయి చేయుట	--
4.	2024-25 సం॥నకు స్టేషనరీ సామానులు సప్లయి చేయుట	రూ.500/-
5.	2024-25 సం॥నకు గ్రామపంచాయతీ ఏరియాలో ఆర్.సి.సి. పార్కింగు బెంచీలు ఏర్పాటు చేయుట	--
6.	2024-25 సం॥నకు గ్రామపంచాయితీ సరిహద్దులలో సుస్వాగతం- నమస్తే బోర్డులు ఏర్పాటు చేయుట	--

(సం॥) జి.ప్రసాదరావు,
పంచాయతీ కార్యదర్శి,
అంగలకుదురు.

ఆత్మహత్యాయత్నం చేసిన మహిళ మృతి

ప్రజాశక్తి - నకరికల్లు

మహిళ ఎలుకల మందు తాగి చనిపోయిన సంఘటన చోటుచేసుకుంది. ఎస్సై నాగేంద్రరావు తెలిపిన వివరాల ప్రకారం నకరికల్లు కు చెందిన కొత్తపల్లి గ్లోరీ (33) భర్త పీరయ్య గత కొంతకాలం నుండి మద్యానికి బానిసై కుటుంబ పోషణ కూడా సరిగా జరపడం లేదు. ఈ నేపథ్యంలో గ్లోరీ ని మానసికంగా శారీరకంగా భర్త హింసిస్తుండడంతో మనస్తాపం చెందిన మృతురాలు గ్లోరీ గత నెల 26న మధ్యాహ్నం సమయంలో కూల్ డ్రింకులో ఎలుకల పేస్టు కలుపుకొని తాగడంతో చికిత్స కోసం నరసరావుపేట లోని వైద్యశాలకు తరలించారు. మెరుగుల వైద్యం కోసం గుంటూరు జి జి హెచ్ కు తరలించగా చికిత్స పొందుతూ ఈనెల 1వ తేదీన మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతురాలి వాంగ్మూలం ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతురాలికి ఇద్దరు ఆడపిల్లలు, ఒక కుమారుడు ఉన్నారు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE, ATMAKUR MARRIAGE
O.P. NO: 45/2023

J.Mallikarjuna Naik S/o J.Bhajan Naik, aged about 27 years, Hindu, Rio Kottalacheruvu Village, Atmakur Mandal, Nandyal District.

...Petitioner

Versus

R. Akhila Bai @ J.Akhila Bai, aged about 24 years, W/o J.Mallikarjuna Naik, D/o R.Balu Naik, Hindu, House-wife, R/o Karampudi Thanda Village, Karampudi Mandal, Palnadu District.
...Respondent

నోటీసు

ఇందుమూలంగా ఆర్. అఖిలబాయి @ J. అఖిలబాయి/ రెస్పాండెంట్ వారికి తెలియజేయడమేమనగా పై పిటిషన్ లో అర్జీదారులు అయినటువంటి J.మల్లికార్జున నాయక్ గారు పై కేసులో మీకు వ్యతిరేకంగా పిటిషన్ వేసి ఉన్నారు సదురు పిటిషన్ లో మీరు హాజరు కావలసిన తేదీ: 26-07-2024వ తేదీ నాటికి వాయిదా వేసి ఉన్నారు, కావున రెస్పాండెంట్ అయిన మీరు పైన తెలిపిన తేదీకి ఉదయం 10:30 గంటలకు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో హాజరై మీరు గాని మీ తరపున న్యాయవాది ద్వారా గాని సంజాయిషీ చెబుతూ కౌంటర్ దాఖలు చేయవలసిందిగా తెలపడం అయినది. కావున మీరు పై తేదీన సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో హాజరుకానియెడల సదురు పిటిషన్ ను మీ పరోక్షమున చట్టరీత్య తగిన విధంగా తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేదీ: 26-07-2024

R.BALARAM NAIK
M.A.,L.L.M.,
ADVOCATE
H.No: 1-34/85/3, Swaraj Nagar,
ATMAKUR-518422,
Nandyal Dist.
Cell: 9885858608

మహారాజశ్రీ నరసరావుపేట అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో ..
ఐపి నెం. 38/2022

బిట్వీన్:-
లోకిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి..మరియు ఇతరులు
....పిటిషనర్

And

పొందుగుల బ్రహ్మారెడ్డి మరియు ఇతరులు
....రెస్పాండెంట్స్

To,
R1) పొందుగుల బ్రహ్మారెడ్డి S/o వెంకటేశ్వర రెడ్డి, R/D.No: 27-1, కొత్తపేట, వినుకొండ.

సదరు పై నెం.పిటిషన్‌లో పిటిషనర్స్ ఇన్సాల్వెన్సీ పిటిషన్ దాఖలు చేయగా సదర పిటిషన్ లో మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను మీరు తీసుకోనందున చివరి సారిగా పేపర్ ప్రకటన ద్వారా నోటీసులు పంపించమని శ్రీ కోర్టు వారు ఆర్డర్ వేసినారు. కావున ది.19-07-2024 న 10:30 ని.లకు పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షంగా తీర్పు చెప్పబడును.

ఇట్లు.
S.G.S.P NAGESWARARAO,
పిటిషనర్ తరపు న్యాయవాది,
నరసరావుపేట, పల్నాడు జిల్లా.

మహారాజశ్రీ నరసరావుపేట సీనియర్ సివిల్ జడ్జికోర్టు నందు
ఐ.పి.నెంబర్.26/ 2024

బిట్వీన్
షేఖ్ నాగుల మీరా తండ్రిఖాసిం @ మార్కర్ ఖాసిం @ దొడ్లరు ఖాసిం, ముస్లిం, R/o డోర్ నంబర్.12-772/2, మసీద్ బజార్, మద్దినగర్, చిలకలూరిపేట టౌన్, మండల్, అండ్ JCJC, పలనాడు డిస్ట్రిక్ట్
..... పిటిషనర్

V/S

1. పటన్ ఇమామ్ ఖాన్ తండ్రిఖాసిం ఖాన్,ముస్లిం, R/o డోర్ నంబర్.12-1043, మద్దినగర్, చిలకలూరి పేట టౌన్, మండల్, అండ్ JCJC, పలనాడు డిస్ట్రిక్ట్
2. షేఖ్ఇబ్రహీం, తండ్రిజాన్, మద్దినగర్, చిలకలూరి పేట టౌన్, మండల్, అండ్ JCJC, పలనాడు డిస్ట్రిక్ట్
.... ప్రతివాదులు

పైతెలిపిన ఐపీలో పిటిషనర్‌ని దివాలాదారుగా ప్రకటించుకొనుటకు దాఖలు చేసి ఉన్నారు. పైన తెలిపిన దాఖల ది.16-07-2024వ తేదీన ప్రతివాదులు నోటీస్ నిమిత్తం వాయిదా వేయబడి ఉన్నది. ఇందుములముగా ప్రతివాదులందరికీ తెలియ జేయునది ఏమనగా పైన ఉదాహరించిన తారీకున ప్రతివాదులందరూ పైన తెలిపిన కోర్టుకు హాజరు అయి వారివారిఅభ్యంతరములు తెలియజేసుకున వలసినదిగా తెలియజేయడమైనది. పై ఉదాహరించిన తారీకున ప్రతివాదులు కోర్టుకు హాజరు కానీయల కోర్టువారు ప్రతివాదులకు అభ్యంతరము లేదని భావించి తగు చర్యలు తీసుకోనెదరు.

ఇట్లు
దాసరిచిట్టిబాబు
వై. సురేష్ బాబు
పిటిషనర్ తరుపున న్యాయవాదులు,
నరసరావుపేట.
సెల్: 9866563697

నోటీసు
మహారాజశ్రీ బాపట్ల ప్రిన్సిపల్ సీనియర్ సివిల్‌జడ్జి కోర్టులో,
ఎస్.ఓ.పి. 32/2023

బిట్వీన్:
పోలూరి దుర్గా ప్రసాదరావు ....వాది
మరియు
1) పోలూరి శ్రీనివాస ప్రసాదు
2) పోలూరి కృష్ణ ప్రసాదు
3) ది. బ్రాంచి మేనేజర్ ఇండియన్ బ్యాంక్
.... ప్రతివాదులు

అడ్రస్ :-
శ్రీ పోలూరి శ్రీనివాస ప్రసాదు, తండ్రి : లేటు కోటేశ్వరరావు, హిందు, వయస్సు 58 సం॥లు
2) పోలూరి కృష్ణ ప్రసాదు, తండ్రి : లేటు కోటేశ్వరరావు, హిందు, వయస్సు 54 సం॥లు
Both addres : Dr.No. 4-11-1, 6th Ward. పోలూరి వారి బజారు, అన్సార్ సినిమాహాలు ఎదురు, నిడుబ్రోలు, పొన్నూరుపట్టణం గుంటూరుజిల్లా.
3) ది బ్రాంచి మేనేజర్, ఇండియన్ బ్యాంక్ పొన్నూరు బ్రాంచి, పొన్నూరు పట్టణం.

పై నెంబరు గల దావా వాది పొన్నూరు ఇండియన్ బ్యాంక్‌లో పొన్నపల్లి హిమవర్ష ఖాతాలో డిపాజిట్ అయి వున్న రూ.1,47,918/- తీసుకొనుటకు పై కోర్టులో సక్సెషన్ సర్టిఫికెట్ కొరకు దావా దాఖలు చేసినారు. సదరు విషయమై ఎవరికైనా అభ్యంతరములు వున్న యెడల ది. 9-7-2024వ తేదీన స్వయంగా గానీ, మీ లాయరుగారి ద్వారా గానీ ఉదయం 10-30 గం.లకు పై కోర్టుకు వచ్చి మీ అభ్యంతరములు తెలుపుకోగలరు. లేనియెడల వాదికి అనుకూలముగా దావా తీర్మానం జరుగును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
వాయిదా : 9-7-2024
బాపట్ల
ది.21-6-2024

నత్తల వర్ధన్‌రావు,
న్యాయవాది, పొన్నూరు.
సెల్ : 9866943918.

PASSPORT LOST

I, **YADALA NAGENDRA REDDY** S/o. SIVA REDDY, R/o. D-19, N S P Colony, Lingamguntla Village, Narasaropet (Mdl), Palnadau (Dist) A.P. 522601, Have lost my Original Indian Passport, bearing No. **X8689190** While travelling from Lingamguntla to Narasaraopet on. 01.07.2024 if any body found, Please Concat Cell No. **9553165556.**

దస్తావేజులు పోయినవి

మానం శారద అనునేను ముప్పాళ్ళ మండలం, కుందురువారిపాలెం గ్రామ నివాసితురాలిని,నాకు చెందిన డాక్యుమెంట్ నెం. 6528/2007 గోరంట్ల లోని డి.నెం.476 గల 200 చ॥గ మరియు డాక్యుమెంట్ నెం.982/2008 ముప్పాళ్ళలోని సర్వే నెం.34-సి, 35-1 గల 4ఎకరాలు, గోళ్ళపాడులోని 115-సి 1 ఎకరం 50 సెంట్లకు సంబంధించిన దస్తావేజులు పని నిమిత్తం నార్నెపాడు గ్రామం నుండి కుందురువారి పాలెం గ్రామానికి ఆటోలో వెళ్ళుతుండగా మార్గంమధ్య లో ఎక్కడో పొయినవి.దయచేసి ఎవరికైనా దొరికిన యెడల నాకు సమాచారం ఇవ్వగలరనీ లేదా నా ఫోన్ నెంబర్ 8712390106 సంప్రదించగలరనీ మనవి.

NOTICE
IN THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE, CHILAKALURIPET
O.S. No. 122/2020

Between:
1) Nagulla Jaya Lakshmi and others
.... Plaintiffs

AND

1) Mandava Sambasiva Rao and others
..... Defendants

D5 : Shaik Gouse Sandhani, S/o Abdul Salam, R/o Plot No. 405, Block No.4, Panchavati Apartment, Ponnuru Road, Guntur City.

పై నెంబరు దావాలో మీరు 5వ ప్రతివాది అయివున్నారు. శ్రీ కోర్టువారు అనేకసార్లు పై దావాలో మీకు నోటీసు నిమిత్తం కోర్టు మరియు ఆర్.పి. ద్వారా సమన్లు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున సదరు కోర్టువారు మీ నోటీసు నిమిత్తము ఈ పేపరు ప్రకటన ద్వారా ది. 29-07-2024వ తేదీన ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గాని, ప్లీడరుగారి ద్వారా గాని కోర్టు ఎదుట హాజరై ఆక్షేపణలు తెలియజేయవలసినదిగా ఆర్డరు వేయడమైనది. లేనియెడల పై దావాను మీ పరోక్షమున విచారించి తీర్మానము చేయబడునని ఇందుమూలముగా తెలియపరచడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:29-07-2024

ఇట్లు
అట్లూరి శివరామకృష్ణారెడ్డి, అట్లూరి కీర్తిరెడ్డి,
దంటు వెంకటరెడ్డి, ఎన్.జవహర్‌రాజ్,
వాదుల తరఫు న్యాయవాదులు, గుంటూరు.
సెల్ నెం: 9553051515

దావా సమన్లు
IN THE COURT OF THE HON'BLE III ADDL.CIVIL JUDGE (JUNIOR DIVISION):: GUNTUR
OS No: 885/ 2022

Between:
State Bank Of India, SMEC, Guntur,
Rep.by it's Chief Manager ....Plaintiff

And

Munaga Srinivasa Rao ….. Defendant

To.
Munaga Srinivasa Rao,S/o.Kantha Rao,
R/o. # 68-18-1346/1, 9 th line, L.R.Colony,
Sangadigunta, Guntur.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:19-07-2024 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీకోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:19-07-2024

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్, గుంటూరు.

Notice
IN THE COURT OF THE HON'BLE II ADDL.CIVIL JUDGE(SENIOR DIVISION):: GUNTUR
A.S No: 237/2024

Between:
Rudrapati Rajeswari & others ...Appellants

And

Kondamuri Ramu & Others
….. Respondents

To.
R-2: Kondamuri Bullemma, W/o.Ramulu,
R/o Door No.7-17-369/18/1, 5 th lane
Mallikharjuna Pet, Guntur.

పై నెంబరు అప్పీలు దావాలో 2వ రెస్పాండెంట్ అయిన మీకు పై కోర్టు నుండి నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:31-07-2024 కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీకోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:31-07-2024

గడ్డం మైఖేల్ ప్రభాకర్,
ఎ.సి.మునాఫ్,
అప్పీలెంట్లు తరపు అడ్వకేట్స్, గుంటూరు,

IN THE COURT OF THE HON'BLE II ADDL.DIST. JUDGE:: GUNTUR
OS No:335/ 2017

Between:
Kankanampati Ashok & Others ....Plaintiffs

And

Atla Venkata Reddy (Died) & Others
….. Defendants

To.
D-4: Atla Hari Krishnamma,
D/o.Late Atla Venkata Reddy,
D-5: Atla Krishna,
D/o.Late Atla Venkata Reddy,
Both R/o.Agathavarapadu(Vil),
Pedakakani (Md), Guntur Dist.

పై నెంబరు దావాలో 4&5 వ ప్రతివాదులు అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:10-07-2024 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:10-07-2024

యస్.రామకృష్ణ,
యన్.వర ప్రసాద్,
వాదుల తరపు అడ్వకేట్స్,
3/14 బ్రాడీపేట,గుంటూరు.

శ్రీమహారాజశ్రీ చిలకలూరిపేట. ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ. ఏ. నం 823/22
ఓ.ఎస్.నం. 190/2022

బిట్వీన్‌జి
వేముల సుబ్బాయమ్మ. ...... వాది

మరియు

మేక ఎలీష
అడ్రస్.. తండ్రి కోటేశ్వరరావు, హిందూ,వయ్యసు 35 సంవత్సరాలు, నివాసం డోర్.నం. 7-31గా మురికిపూడి గ్రామం, చిలకలూరి పేట మండలం, పల్నాడు జిల్లా... .....ప్రతివాది

పై నం గల దావాలో మీరు ప్రతివాదిగా ఉన్నారు. శ్రీ కోర్టువారి నుంచి ఎన్ని పర్యాయములు సమన్లు పంపినను ఉద్దేశ్యపూర్వకంగా మీరు తీసుకొనకుండా కాలయాపన చేయు చున్నారు. కావున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ఈ పత్రికా ప్రకటన ద్వారా పై కేసు తేది 10-07-2024వ తేదీన వాయిదా వున్నదని తెలియ జేయడమైనది. కావున వాయిదారోజున ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టు వారి ఏదుట స్వయంగా కానీ, వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపనలు తెలియ చేసుకోన కోవలనని ట్రలియ చేయు చున్నాము. లేనిచో మీ పరోక్షమున వాయిదా తీర్మానించ బడునని తెలియ జేయడమైనది .

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేదీ..10.07.2024

సాతులూరి భాగ్యరావు
పిటిషనర్ /వాది తరిపు న్యాయవాది,
చిలకలూరిపేట.

మాచర్ల అభివృద్ధికి సాయం అందించండి

సిఎం చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన సాయం అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి కోరారు. మంగళవారం ఆయన సిఎం చంద్రబాబును కలిసి నియోజకవర్గ అభివృద్ధిపై మాట్లాడారు. వరికపూడిశెల ప్రాజెక్ట్‌ను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి సాగు, తాగునీటి అవసరాలను తీర్చాలని, బుగ్గవాగు నుండి మాచర్లకు పైపులైను ద్వారా మంచి నీటిని సరఫరాకు నిధులు మంజూరు చేయాలని కోరారు. మాచర్లలో మల్టిస్పెషాలటి వైద్యశాలను, ట్రామాకేర్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. గ్రామాల్లో ఇంటింటికీ నీటి కుళాయి ఇస్తామని ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు సహకరించాలని కోరారు.

ఎమ్మెల్యేకు ఆశాల వినతి

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఐటియూ ఆధ్వర్యంలో మంగళవారం గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. సిఐటియు మండల కార్యదర్శి టి.శ్రీనివాసరావు మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆశ వర్కర్లపై రాజకీయ వేధింపులు పెరిగాయని, వాటిని వెంటనే నిలుపుదల చేయాలని కోరారు. గత ప్రభుత్వంలో ఆశా వర్కర్‌కు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో అక్కమ్మ, జానీబేగం, ఈశ్వరమ్మ, నాగేంద్ర, వెంకటలక్ష్మి, కరిమును, అనంతలక్ష్మి పాల్గొన్నారు.

పిడుగురాళ్ల బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా కుమారస్వామి

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పిడుగురాళ్ల బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా కె.కుమారస్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 2024-25 ఏడాదికి సంబంధించి పిడుగురాళ్ల బార్ అసోసియేషన్ ఎన్నికలను మంగళవారం నిర్వహించి కార్యనిర్వాహక వర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా కె.కుమారస్వామి, ఉపాధ్యక్షులుగా పి.భవాని విఎస్, సెక్రటరీగా కె.వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రటరీగా పి.మాణిక్యం, ట్రెజరర్‌గా ఎం.లోకేశ్వరి, లైబ్రెరియన్‌గా ఎస్.వి.కోటేశ్వరరావు, లేడీస్ రిప్రజెంటటివ్‌గా పి.నవ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికను ప్రముఖ క్రిమినల్, సీనియర్ న్యాయవాది దారా చెన్నయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. నూతన కార్యవర్గాన్ని పిడుగురాళ్ల సీనియర్ న్యాయవాదులు రెడ్డి సాంబశివరావు, కె.కాశీవిశ్వనాథం, యు.కోటేశ్వరరావు, పి.మరియన్న, ఎ.రూత్ బనియన్, కె.జాలారావు అభినందించారు.

కౌలు రైతులను విస్మరిస్తే ఆహార కొరతే : జెసి

సిసిఆర్‌సి కార్డుల జారీకి భూ యజమానులు సహకరించాలని
రైతులు, కౌల్దార్ల అవగాహన సదస్సులో విజ్ఞప్తి



కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందిస్తున్న జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

పంటలు సాగుచేసే కౌలు రైతులను విస్మరిస్తే సాగుచేసే వారు లేక ఆహార కొరత ఏర్పడి దిగుమతి చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడుతుందని పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ అన్నారు. కౌలురైతులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. మండలంలోని నందిగామలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పంట సాగుదారు హక్కు పత్రాలపై రైతులకు, కౌలు రైతులకు అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. సదస్సులో పాల్గొన్న జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ కౌలురైతు చట్టం ప్రకారం కౌలు ఒప్పందం 11 నెలలు మాత్రమే ఉంటుందని, కౌలు రైతులు ఇచ్చే సిసిఆర్‌సి కార్డులు వల్ల భూ యాజమాన్య హక్కులకు ఎలాంటి నష్టమూ వాటిల్లిందని స్పష్టం చేశారు. అన్నదాత సుఖీభవ పథకం రైతులకు, కౌలు రైతులకు వర్తిస్తుందని వివరించారు. కౌలురైతులను గ్రూపులుగా ఏర్పడితే చేసి పంటమీద మాత్రమే రుణాలు తీసుకునే అవకాశం ఉంటుందని రైతులకు చెప్పారు. పంట సాగు హక్కు పత్రాలు తీసుకునేందుకు భూ యజమాని అంగీకారం తప్పనిసరని అన్నారు. కౌలురైతులకు భూ యజమానులు అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. పల్నాడు జిల్లా వ్యవసాయ అధికారి ఐ.మురళీ మాట్లాడుతూ జిల్లాలో 4 లక్షల 4 వేలు రైతు కుటుంబాలు ఉన్నాయని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటనష్టం జరిగితే నష్టపరిహారం, పంటలను అమ్ముకోవడానికి కౌల్దార్లకు సిసిఆర్‌సి కార్డులు ఉపయోగపడతాయని వివరించారు. మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ఆళ్ల సాంబయ్య మాట్లాడుతూ గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని పంటల బీమా పథకాన్ని వర్తింపజేయాలని రైతులకు, కౌలు రైతులకు పంటలు బీమా పథకం వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను జెసికి వివరించారు. అనంతరం కౌలు రైతులకు సిసిఆర్‌సి కార్డులను పంపిణీ చేశారు. సదస్సులో ఆర్డీవో వి.మురళీకృష్ణ, తహశీల్దార్ ఉషా, ఇన్‌ఛార్జి ఎడిఎ శ్రీధర్‌రెడ్డి, సర్పంచ్ బి.రమాదేవి, ఉపసర్పంచ్ రమేష్, టిడిపి మండల అధ్యక్షులు ఆళ్ల అమరేశ్వరరావు, మాజీ సర్పంచ్ బొలయ్య పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు జెసి సత్కారం

అనంతరం గ్రామంలోని ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాన్ని జెసి పరిశీలించి మొక్కలు నాటారు. పారిశుధ్య కార్మికుల సేవలు మరువలేనివని వారిని సత్కరించారు. జెసిని ఐటిసి రిసోర్స్ పర్సన్ బొలయ్య సత్కరించారు.

రేషన్ బియ్యం అమ్ముకుంటే కార్డులు రద్దు

రేషన్ సరుకుల పంపిణీలో కార్డుదారులను ఇబ్బందులుకు గురిచేసినా, అక్రమాలకు పాల్పడినా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జెసి హెచ్చరించారు. సత్తెనపల్లి పట్టణంలో రేషన్ పంపిణీ వాహనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పంచదార, కందిపప్పు ఇవ్వటం లేదని జెసికి ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం బియ్యం మాత్రమే పంపిణీ చేస్తున్నామని చెప్పారు. ప్రతిఒక్కరూ బియ్యం తప్పనిసరిగా తీసుకోవాలని, బియ్యానికి బదులు డబ్బులు తీసుకుంటే రేషన్ కార్డులు రద్దు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఆర్డీవో మురళీకృష్ణ, తహశీల్దార్ ఉషా, సిఎస్‌డీటి అరుణాదేవి, ఆర్‌ఐ ఆదయ్య పాల్గొన్నారు.

రేపటి విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

బంద్ నోటీసు ఇస్తున్న నాయకులు

ప్రజాశక్తి - చిలకలూరిపేట

అసమర్థ ఎన్‌టిఎను రద్దు చేయాలని, కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామ చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్‌యుఐ, పిడిఎస్‌యు తదితర విద్యా సంఘాల ఆధ్వర్యంలో 4న నిర్వహించే విద్యాసంస్థల బందును జయప్రదం చేయాలని నాయకులు కోరారు. ఈ మేరకు స్థానిక ఎన్ఆర్‌టి సెంటర్‌లోని సిపిఐ కార్యాలయంలో మంగళవారం విలేకర్లతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్షలను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలని, నీట్ పరీక్షల్లో అవకతవకలను నిగ్గు తేల్చాలని కోరుతూ దేశవ్యాప్తంగా అన్ని విద్యార్థి సంఘాల ఐక్య కార్యచరణ ఆధ్వర్యంలో బంద్ చేస్తున్నట్లు చెప్పారు. 4న కేజీ టు పీజీ విద్యాసంస్థలను దేశవ్యాప్తంగా బంద్ చేస్తామని, జయప్రదం చేయాలని కోరారు. బంద్‌కు చిలకలూరిపేట పట్టణంలోని విద్యాసంస్థలూ సహకరించాలన్నారు. ఈ మేరకు ఇప్పటికే విద్యాసంస్థలు పాఠశాలలకు నోటీసులు అందించామని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు టి.సాహిత్, కె.గోపి, ఎ.శ్రీనివాస్, కె.సన్నీ, ఎన్.సాయి శ్రీనాథ్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సత్తెనపల్లి

విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు డి.అమూల్య కోరారు. ఈ మేరకు స్థానిక పుతుంబాక భవన్‌లో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు సత్తి అధ్యక్షతన జరిగిన సభలో అమూల్య మాట్లాడారు. నెట్, నీట్ పరీక్షలు రాసి నష్టపోయిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. పీహెచ్‌డి అడ్మిషన్ల కోసం ఇటీవల ఆమోదించిన తప్పనిసరి నెట్ స్కోర్ విధానాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలన్నారు. టిఐఎస్ఎస్ ముంబయి, ఐఐటి ముంబాయి నుండి హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ వరకు విద్యార్థి సంఘాల నేతలపై అక్రమ కేసులు, నిర్బంధాలు, యూనివర్సిటీల్లో ప్రజాస్వామ్యం అణచివేత ఆపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల మూసివేతను ఆపాలని, కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్షల నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలని కోరారు. ఈ అంశాలపై 4న నిర్వహించే బంద్‌కు అందరూ సహకరించాలని కోరారు. అనంతరం ఎస్ఎఫ్ఐ పట్టణ ఉపాధ్యక్షులు ఇశాంత్ మాట్లాడారు.

కృష్ణవేణి డిగ్రీ కాలేజీలో ఎంబిఎ, ఎంసిఎ కోర్సులకు అనుమతి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : విద్యారంగంలో విశేష అనుభవం కలిగిన కృష్ణవేణి డిగ్రీ కళాశాలకు ఎంబిఎ, ఎంసిఎ కోర్సులకు ఎఐసిటిఇ (ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్) నుండి అనుమతి లభించినట్లు కళాశాల ప్రిన్సిపల్ నాతాని వెంకటేశ్వర్లు మంగళవారం తెలిపారు. ఈ విద్యా సంవత్సరం నుండి కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో డిగ్రీ కోర్సులతో పాటు ఎంబిఎ, ఎంసిఎ కోర్సులకు అనుమతి పొందినట్లు తెలిపారు. ప్రస్తుతం అధికంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఈ కోర్సులు పూర్తి చేస్తున్న వారికి దక్కుతున్నాయని, ఆ కోర్సులకు పెరిగిన ప్రాధాన్యత రీత్యా తమకు బోధనావకాశ లభించిందని హర్షం వ్యక్తం చేశారు. ఎంబిఎ కోర్సులో బ్యాంకింగ్, ఫైనాన్స్, ఇన్సూరెన్స్ సహా ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. ఎంసిఎ గ్రాడ్యుయేట్లు సాఫ్ట్‌వేర్ డెవలప్మెంట్, ఐటి, కన్సల్టింగ్ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని చెప్పారు. ఐసెట్ కౌన్సెలింగ్ ద్వారా సీట్లు భర్తీ జరుగుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ డి.యోగేశ్వరరావు, వై.శ్రీకాంత్, ఎ.కోటేశ్వరరావు, కె.బాజీ పాల్గొన్నారు.

పెండింగ్ పనులను పూర్తి చేయండి : ఎమ్మెల్యే అరవిందబాబు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట నియోజకవర్గంలో గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో నిలిచిపోయిన ముస్లిమ్ మైనార్టీలకు చెందిన అభివృద్ధి పనులను తక్షణమే పున:ప్రారంభించి పూర్తి చేయాలని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలోని మున్సిపల్ అతిథి గృహంలో మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులు, పంచాయతీరాజ్ సిబ్బంది, విద్య, వక్ఫ్ బోర్డు, ఉర్దూ అకాడమీ ఏపీఈడబ్ల్యూఐడీసీ అధికారులతో మంగళవారం సమీక్షించారు. గత ప్రభుత్వ పాలనలో మాదిరి నిర్లక్ష్యం వహిస్తే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. గతంలో టిడిపి ప్రభుత్వం మైనార్టీల కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని, వైసిపి అధికారంలోకి వచ్చాక నిలిపివేయడం అత్యంత దుర్మార్గమని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సి.రవిచంద్రారెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ సుబ్బరాయగుప్తా, కపలవాయి విజయ్ కుమార్, మాజీ వైస్‌చైర్మన్ మీరవాలి, మైనార్టీ నాయకులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

పథకాల అమలులో బ్యాంకులు సహకరించాలి

ప్రస్తుతం ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల విషయంలో బ్యాంకుల పాత్ర అత్యంత కీలకమని ఎమ్మెల్యే అరవిందబాబు అన్నారు. పట్టణంలోని అన్ని బ్యాంక్ మేనేజర్లతో నిర్వహించిన సమీక్షలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న రోజుల్లో అందించే సంక్షేమ పథకాలన్నీ బ్యాంకుల ద్వారానే ప్రజలకు చేరుతాయని, ప్రజలకు మేలైన సదుపాయాలతో బ్యాంకింగ్ సర్వీసులు అందించాలని కోరారు. బ్యాంకుల్లో సిబ్బంది పని తీరుపై ఫిర్యాదులు వస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే ఒక్క రోజులో పింఛను డబ్బులు సచివాలయం సిబ్బందికి అందజేయడంపై అభినందనలు తెలిపారు.

బ్యాంకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అరవిందబాబు

యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

ప్రజాశక్తి-తాడేపల్లి

గత ప్రభుత్వ హయాంలో జరిగిన విధంగానే టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా కొనసాగుతూనే ఉంది. కృష్ణానది పరివాహక ప్రాంతంలో ఇసుక నిల్వలు పెద్దఎత్తున నిల్వ చేశారు. నూతన ప్రభుత్వం ఇసుక పాలసీ తీసుకురాకపోవడంతో ట్రాక్టర్ ఇసుక రూ.5 వేలు చొప్పున అమ్మకాలు సాగుతున్నాయి. టెన్ టైర్ల పెద్ద లారీలు అయితే రూ.20 వేలు చొప్పున వసూలు చేస్తున్నారు. గత ప్రభుత్వంలో టెండర్ తీసుకుని అగ్రిమెంట్ చేసుకున్న అక్రమార్కులే నేడు నిల్వ చేసిన ఇసుకను అమ్ముకుంటున్నారనే విమర్శలు వినవస్తున్నాయి. ప్రభుత్వం ఏర్పడి ఇరవై రోజులైనా దీనిపై దృష్టి సారించకపోవడం పట్ల నిర్మాణ రంగ కార్మికులతో పాటు యజమానులు కూడా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వెయ్యి రూపాయలకు ట్రాక్టర్ ఇసుక, మూడు వేలకే లారీ ఇసుక కొత్త ప్రభుత్వం రాగానే వస్తుందని, తమకు పనులు దొరుకుతాయని నిర్మాణ కార్మికులు ఆశాభావంతో ఉన్నారు. కృష్ణానది పరివాహక ప్రాంతం నుంచి ఇసుక అక్రమంగా తరలిపోతుందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పక్క రాష్ట్రం తెలంగాణ, కర్ణాటక తదితర రాష్ట్రాలకు ఇక్కడ నుంచే అక్రమ ఇసుక పెద్దఎత్తున రవాణా జరుగుతుంది. నిర్మాణ రంగంతో ముడిపడి ఉన్న రంగాలకు పనులు కల్పించాలంటే ఉచిత ఇసుక విధానాన్ని అమల్లో తీసుకురావాల్సిన అవసముంది. ఆ మేరకు ప్రభుత్వం చొరవ తీసుకుంటుందని నిర్మాణ కార్మికులు, భవన యజమానులు ఎదురు చూస్తున్నారు.

ఉచిత ఇసుకను అమల్లోకి తీసుకురావాలి : సిపిఎం

ప్రజాశక్తి-తాడేపల్లి

ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఉచిత ఇసుక విధానాన్ని వెంటనే అమల్లోకి తీసుకురావాలని సిపిఎం సీనియర్ నాయకులు జొన్నా శివశంకరరావు ప్రభుత్వాన్ని కోరారు. తాడేపల్లి మేకా అమరారెడ్డి భవన్‌లో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికీ ఇసుక దొరక్క భవన నిర్మాణ కార్మికులతో పాటు యజమానులు కూడా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఇసుక పాలసీకి విధివిధానాలు రూపొందించడంతో పాటు యుద్ధప్రాతిపదికన మొదటి ప్రాధాన్యత ఇచ్చి ఇసుకను అందుబాటులోకి తేవాలని కోరారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో 56 ఇసుక రీచ్‌లు ఉన్నాయని తెలిపారు. అందులో 36 ఇసుక రీచ్‌లకు పర్యావరణ అనుమతులు ఉన్నాయని చెప్పారు. గతంలో ఇసుక పాలసీని అమలు చేస్తే మండల పరిషత్‌లకు, గ్రామపంచాయతీలకు, జిల్లా పరిషత్‌లకు కూడా ఆదాయం సమకూరుతుందని తెలిపారు. గ్రామ పంచాయతీలు విద్యుత్ బిల్లులు కూడా చెల్లించలేని పరిస్థితిలో ఉన్నాయని చెప్పారు. గ్రామాల్లో రోడ్డు, డ్రైనేజీతో పాటు అభివృద్ధి కుంటుపడిందని పేర్కొన్నారు. గ్రామం, మండలం అభివృద్ధి చెందాలంటే ఇసుక పాలసీని వెంటనే అమలు చేయాలన్నారు. దీనిపై మోటారు రంగంతో పాటు లక్షలాది మంది భవన నిర్మాణ కార్మికులు ఎదురుచూస్తున్నారని చెప్పారు. గతంలో రిజిష్టర్ అయిన సొసైటీలకు ఇసుక విధానం అప్పగించడానికి ప్రాధాన్యత ఇచ్చేవారని తెలిపారు. పాటలు నిర్వహించినా సొసైటీల ప్రాధాన్యత తగ్గకుండా చూసేవారని గుర్తుచేశారు. ఇసుక రీచ్‌ల్లో వందలాది మంది కార్మికులు పని చేసేవారని వెల్లడించారు. యంత్రాలు రంగ ప్రవేశం చేసిన తరువాత కార్మికులకు పనులు తగ్గాయని చెప్పారు. టిడిపి ప్రభుత్వం కార్మికులకుపనులు కల్పించాలని డిమాండ్ చేశారు. గతంలో ఇష్టమొచ్చినట్లు ఇసుక తవ్వకాల వల్ల భూగర్భ జలాలు తగ్గిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సిపిఎం పట్టణ రూరల్ కార్యదర్శులు బూరుగ వెంకటేశ్వర్లు, దొంతిరెడ్డి వెంకటరెడ్డి, కొట్టె కరుణాకరరావు, వేముల దుర్గారావు, పల్లె కృష్ణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జొన్నా శివశంకరరావు

పోరాటాల ద్వారానే హక్కులు

ఆశాడే సమావేశంలో వై.నేతాజీ

16న జిల్లా మహాసభను జయప్రదం చేయాలని పిలుపు

ప్రజాశక్తి - ఫిరంగిపురం

పోరాటాల ద్వారానే హక్కులు వస్తాయని సిఐటియు గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి వై నేతాజీ తెలిపారు. మంగళవారం ఫిరంగిపురం, నుదురుపాడులో ఆశాడే సందర్భంగా సమావేశాలు నిర్వహించారు. సమావేశంలో నేతాజీ మాట్లాడుతు ఆశ వర్కర్స్ వ్యవస్థ ఏర్పాటు అయిన అనంతరం సిఐటియు ఆధ్వర్యంలో ఆశ వర్కర్స్ యూనియన్ ఏర్పాటు చేసుకొన్నామన్నారు. ఏ హక్కులు ఏ సౌకర్యాలు లేని స్థితి నుండి గత 15 ఏళ్లకు పైగా యూనియన్ ఆధ్వర్యంలో నిరంతరం చేసిన పోరాటాల ఫలితంగా ప్రస్తుతం మనం అనుభవిస్తున్న హక్కులు సౌకర్యాలు అనేకం యూనిఫామ్, బ్యాంకుల ద్వారా జీతాలు, నెలవారి వేతనాలు తదితర హక్కులను కూడా సాధించుకున్నామని తెలిపారు. గత ప్రభుత్వం వేతనాల పెంపుదలతో పాటు ప్రభుత్వం నుండి ఇచ్చే సంక్షేమ పథకాలన్నీ రద్దు చేసింది. ఈ నేపథ్యంలోనే సంక్షేమ పథకాలు పునరుద్ధరించాలని సెలవుల సౌకర్యం ఏర్పాటు చేయాలని వేతనంతో కూడిన వెటర్నరీ లీవ్ ఇవ్వాలని, రిటైర్మెంట్ వయసు 62 ఏళ్లకు పెంపుదల చేయాలని ఇంకా అనేక సమస్యలతో మనం ప్రభుత్వం మీద గత ఐదేళుగా పోరాడుతూనే వచ్చాం. రాష్ట్రవ్యాప్త నిరసనలు కూడా తెలియజేశాం. అనేకసార్లు పై అధికారులకు డిమాండ్లతో అర్జీలు కూడా ఇవ్వడం జరిగింది. ఈ నేపథ్యంలో ఆశావర్కర్స్ యూనియన్ గుంటూరు జిల్లా మహాసభ 16వ తేదీన గుంటూరులో జరుగుతుందని తెలిపారు. మహాసభలో యూనియన్ ప్రధాన కార్యదర్శి కె జ్యోతి తదితర నాయకులు హాజర వుతారని, మహాసభలో ఆశాలు అందరూ పాల్గొని జయ ప్రదం చేయాలని నేతాజీ కోరారు. అనంతరం వైద్య అధికారులతో మాట్లాడారు. .ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి షేక్ మస్తాన్వలి,ఆశాలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వై నేతాజీ

న్యాయ సంహిత అమలును నిలిపివేయాలి

ప్రజాశక్తి-గుంటూరు : భారతీయ న్యాయసంహిత-2023 అమలు నిలుపుదల చేయాలని, ఆటో ఇతర రవాణా రంగ కార్మికుల మెడకు ఉరితాడు బిగించే 206(1)(2) ఆర్టికల్స్, అలాగే జిఓ 21 రద్దు చేయాలని ఆటో, ట్రాలీ, డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.శివాజీ డిమాండ్ చేశారు. మంగళవారం గుంటూరు నగరంలోని హిందూ కళాశాల కూడలిలో ఆటో కార్మికులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా శివాజీ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పార్లమెంట్‌లో ఎలాంటి చర్చా లేకుండా భారతీయ న్యాయసంహిత-2023 ఆమోదించి, 2024 జులై 1 నుండి అమలు చేసే విధంగా గెజిట్ విడుదల చేసిందన్నారు. న్యాయవాద సంఘాలు, బార్ అసోసియేషన్లు, పౌర సమాజం వ్యతిరేకిస్తున్నా నిరంకుశంగా అమలుకు పూనుకోవటాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. ఈ న్యాయసంహిత ప్రకారం ప్రమాదం జరిగి ఎవరైనా మరణిస్తే డ్రైవర్‌పై ఎఫ్ఐర్ నమోదుతోపాటు, రూ.10లక్షల జరిమాన, ఐదేళ్ల జైలు శిక్ష వంటి కఠిన నిర్ణయాలు ఉన్నాయన్నారు. తక్షణమే వీటిని నిలుపుదల చేయకుంటే ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు.సిఐటియు గుంటూరు పశ్చిమ నగర కార్యదర్శి బి.ముత్యాలరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రవాణా రంగ కార్మికులపై అధిక పెనాల్టీలు, ఫీజులు పెంచుతూ తీసుకొచ్చిన జీఓ 21ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గుంటూరు నగర ఆటో డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు షేక్.మస్తాన్‌వలి, నాయకులు తిరుపతిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, వెంకట్, నారాయణరెడ్డి, సాంబశివరావు, చిన్న కాశీం పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తాడికొండ :కేంద్ర ప్రభుత్వం తెచ్చిన మొటారు వాహన చట్టాలను రద్దు చేయాలని కోరుతూ తాడికొండ అడ్డరోడ్డు కూడలి వద్ద మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు నన్నపనేని శివాజీ మాట్లా డుతూ కేంద్ర ప్రభుత్వం మోటార్ వాహనాల చట్టంలో మార్పు చేస్తూ చిన్నచిన్న పొరపాట్లకు డ్రైవర్లు భారీ మొత్తంలో పెనాల్టీలు జైలు శిక్షలు విధించాలని చూస్తుందని అన్నారు. వాహనం ఏదైనా ప్రమాదానికి గురైనప్పుడు మనిషి చనిపోతే వాహనం నిర్లక్ష్యంగా నడిపాడు అని,డ్రైవర్ పారిపోయాడు అని ఎఫ్ఐఆర్ లో నమోదు అయితే ఐదు సంవత్సరాలు జైలు శిక్ష, రూ. 10లక్షల పైన జరిమానాలు విధించాలని న్యాయ సంహిత బిఎన్ఎస్ 106 లాంటి ప్రమాదమైన చట్టాలు తీసుకు వచ్చారన్నారు. న్యాయ సంహిత 106 లాంటి చట్టాలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి ఎడ్లపల్లి గాంధీ రామ్మోహన్ రావు రైతు సంఘం నాయకులు కనగాల పూర్ణయ్య, చింతల భాస్కరరావు, ఆటో డ్రైవర్లు మరియదాసు, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

గుంటూరులో నిరసన తెలియజేస్తున్న ఆటో డ్రైవర్లు, నాయకులు

తాడికొండ నిరసన

విద్యార్థితో మాట్లాడుతున్న డిఇఒ

వేజెండ్ల జెడ్పీ, ఎంపిపి స్కూల్స్‌ను సందర్శించిన డిఇఒ

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లా విద్యాశాఖ అధికారి పి.శైలజ మంగళవారం వేజెండ్ల జెడ్పీ హైస్కూల్, ఎంపిపి స్కూల్స్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్టూడెంట్ కిట్స్, పిఎం పోషన్‌లను పరిశీలించారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు పరిశీలించి, తగు సూచనలు చేశారు. ముఖ్యంగా ఎంపిపి స్కూల్ విద్యా ర్థులకు చద వటం, రాయటంపై శ్రద్ధ తీసుకోవాలని సూచిం చారు. మరల సందర్శనకు వచ్చే సరికి విద్యార్థులలో పురోగతి కనబడాలని సూచించారు. తర్వాత నారాకోడూరు జెడ్పీ హైస్కూల్ లోని టెక్ట్స్‌బుక్ పంపిణీ కేంద్రాన్ని సందర్శించారు. విద్యార్థులకు అందరికీ పుస్తకాలు అందించాలని ఎంఇఒను ఆదేశించారు.

మంగళగిరిలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

రేపటి బంద్‌ను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - మంగళగిరి

స్థానిక ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో దేశవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం కిరణ్ మాట్లాడుతూ నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ చేపట్టి నింది తులను కఠినంగా శిక్షించాలని, నీట్‌ను రద్దుచేసి రాష్ట్రాలే పరీక్షలు నిర్వహించుకునే విధంగా ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 77నీ వెంటనే రద్దు చేయాలి ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు అందించాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వెంటనే టీచర్ పోస్టుల ఖాళీలను తాత్కాలిక పద్ధతిలో భర్తీ చేయాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజులు నియంత్రణ చట్టం చేయాలని తదితర అంశాలను డిమాండ్ చేస్తూ దేశ వ్యాప్తంగా విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బంద్‌ను జయప్రదం చేయాలని కోరారు. మంగళగిరి పట్టణంలో విద్యార్థులు, విద్యాసంస్థల కార్యక్రమంలో మంగళగిరి ఎస్ఎఫ్ఐ నాయకులు పటాన్ సమీర్, మూలం సాయి, వల్ల పర్ల శైలిష్ , పాల్గొన్నారు.

నబీ సాహెబ్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

నబీ సాహెబ్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే నసీర్

ప్రజాశక్తి-గుంటూరు :గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహ్మద్ నసీర్ మంగళవారం 15వ డివిజన్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా లబ్దిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, బాలాజీ నగర్‌లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న మెడికల్ ఉద్యోగి షేక్.నబీ సాహెబ్‌ను ఎమ్మెల్యే పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఆపరేషన్ చేసినప్పటికీ ఆయన ఆరోగ్య పరిస్థితి ఇంకా క్షణీస్తుందని నిరంతరం అప్రమత్తంగా ఉండి మెరుగైన వైద్యసేవలు అందించాలని కుటుంబ సభ్యులకు సూచించారు. షేక్.నబీ సాహెబ్ కుటుంబానికి పూర్తిస్థాయిలో అండగా ఉంటామని ఎమ్మెల్యే నసీర్ భరోసా ఇచ్చారు.

త్వరలో యువతకు జాబ్‌మేళా : ఎమ్మెల్యే

ప్రజాశక్తి- గురజాల

గురజాల నియోజకవర్గంలో ప్రతిఏటా జాబ్ మేళా నిర్వహించి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. స్థానిక చల్లగుంట గార్డెన్స్‌లో కూటమి పార్టీల నాయకులతో ఆయన మంగళవారం సమావేశమయ్యారు. నియోజకవర్గంలోని యువతకు 10 వేల ఉద్యోగాల కల్పనే తమ లక్ష్యమన్నారు. గత ఐదేళ్లలో కార్యకర్తలు ఎన్నో ఇబ్బందుల పాలయ్యారని, వారందర్నీ తప్పకుండా ఆదుకుంటామని చెప్పారు. సమావేశంలో ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రానికి వితరణ

ప్రజాశక్తి - వినుకొండ

దాతల సాయంతో అంగన్వాడీ కేంద్రాలకు అవసరమైన సామగ్రిని సమకూర్చుకోవడం అభినందనీయమని వెల్లటూరు సెక్టార్ సూపర్వైజర్ ఆర్.పద్మజారాణి అన్నారు. బొల్లాపల్లి మండలం పేరూరుపాడు ఎస్సీ కాలనీలోని అంగన్వాడి కేంద్రానికి యంగ్ స్టార్స్ హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెనుమాల వెంకటేశ్వర్లు, కాసర్గడ గోవిందరాజు బహూకరించిన ఫ్యాన్లు, చాపలు, వంట పాత్రలను మంగళవారం అందించారు. గ్రామ పెద్దల సహాయ సహకారాలు అంగన్వాడి కేంద్రాలకు నిండుగా ఉండాలని ఆశాభావం వ్యక్తం చేసారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రెసిడెంట్ అనిల్, సభ్యులు మనోహర్, ఎ.శ్రీనివాస్‌రెడ్డి, జి.రమణయ్య, ఆర్.ఏడుకొండలు, పి.చిన్న గోవిందు, కె.గురునాథం, నరసింహారావు, అంగన్వాడీ కార్యకర్త, ఫ్రాన్సిస్, ఎ.పెద్దకోటయ్య పాల్గొన్నారు.

నోట్ పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-ఈపూరు

విద్యార్థులు క్రమశిక్షణతో మెలగటం ద్వారా విద్యా లక్ష్యాలను చేరుకోవచ్చని టిన్‌ఎస్‌ఎఫ్ అధ్యక్షులు నియోజకవర్గ అధ్యక్షులు నర్రా కిషోర్ అన్నారు. మండలంలోని అంగలూరు ప్రాథమిక పాఠశాలలోని 70 మంది విద్యార్థులకు నర్రా కిషోర్, దొడ్డ ప్రసాద్ సొంత ఖర్చులతో నోటు పుస్తకాలు, పెన్నులను మంగళవారం పంపిణీ చేశారు. కిషోర్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తమవంతు సహకారం ఉంటుందని తెలిపారు. అనంతరం ప్రభుత్వం అందజేస్తున్న విద్యా కిట్లను విద్యార్థులకు అందజేశారు.

టైల్‌పాండ్ ప్రాజెక్టు ఎడిఇగా రత్తయ్య

ప్రజాశక్తి - రెంటచింతల : మండలంలోని సత్రశాల వద్ద నాగార్జునసాగర్ టైల్‌పాండ్ విద్యుత్ ప్రాజెక్టు ఎడిఇగా (సివిల్) రత్తయ్య నియమిస్తూ ఏపీ జెన్కో ఎమ్‌డి చక్రధరబాబు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎస్‌ఇ వెంకటరమణ తెలిపారు. ఈయన ఇక్కడ 2007 నుంచి 2018 వరకు పనిచేసి డిప్యూటేషన్‌పై పీహెచ్సీల నిర్మాణానికి ఇంజినీర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఇప్పటిదాకా ఏఈగా పనిచేసిన రత్తయ్యకు ఎడిఇగా ప్రమోషన్ పొందారు. ఇదిలా ఉండగా టైల్‌పాండ్ విద్యుత్ ప్రాజెక్టులో పని చేస్తున్న ఏఈఈ ఉమాదేవి బదిలీ అయ్యారు. విజయవాడలోనే ఎన్‌టిపిసి పవర్ స్టేషన్‌కు బదిలీ చేస్తూ ఏపీ జెన్కో ఎమ్‌డి ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం విధులు నుంచి రిలీవ్ అయినట్లు ప్రాజెక్టు ఎస్సీ వెంకటరమణ తెలిపారు.

ఇకెవైసి రూ.200.. మార్పు కోసం రూ.400

గ్యాస్ వినియోగదార్ల వద్ద ఏజెన్సీల అదనపు వసూళ్లు

ప్రజాశక్తి - వినుకొండ

సందట్లో సడే మియా అన్న చందంగా గ్యాస్ ఏజెన్సీలో నయా దందాకు పాల్పడుతున్నారు. ఇకెవైసి సాకుతో గ్యాస్ వినియోగదారుల వద్ద నుండి అదనపు వసూళ్లకు తెరలేపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఏజెన్సీలు వారి పరిధిలోని గ్యాస్ వినియోగదారుల ఇళ్ల వద్దకు సిబ్బందిని పంపి ఇకెవైసిని చేయిస్తుండగా పట్టణ ప్రాంతాల్లో గ్యాస్ ఏజెన్సీలు మాత్రం వినియోగదార్లు తమ కార్యాలయం వద్దకు వచ్చి చేయించుకోవాలని సూచించారు. అయితే అందుకు నిర్ధిష్ట గడువేమీ లేకపోవడంతో గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది తమ వద్దకు వచ్చినప్పుడు చేయించుకుందామనే ఆలోచనలో ఉన్నారు. ఇకెవైసి ప్రక్రియ ఆరు నెలలుగా సాగుతోంది.

ఈ నేపథ్యంలో తాము అధికారంలోకి వస్తే ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని కూటమి ప్రకటించిన నేపథ్యంలో ప్రస్తుతం వాటిని పొందాలంటే ఇకెవైసి తప్పనిసరని ఏజెన్సీ నిర్వాహకులు ప్రచారం చేస్తుండడంతో నియోజకవర్గంలోని గ్యాస్ వినియోగదారులు గ్యాస్ ఏజెన్సీల వద్ద క్యూ కట్టారు. అదే అదునుగా భావించిన కొందరు గ్యాస్ డీలర్లు ఉచితంగా చేయాల్సిన ఇకెవైసిపి కోసం రూ.200 చొప్పున వసూలు చేస్తున్నారు. పట్టణంలోని గ్యాస్ ఏజెన్సీల వద్ద గత వారం రోజులుగా వినియోగదారులు భారీగా క్యూ కట్టారు. గ్యాస్ కనెక్షన్ ఒకరి పేరు మీద నుంచి మరొకరి పేరు మీదకు మార్చినా లేదా చనిపోయిన వ్యక్తి నుంచి వారి కుటుంబ సభ్యుల పేరు మీద మార్చినా రు.400 వసూలు చేస్తున్నారు. ఇదేమిటని అడిగిన వారిని వెనక్కు పంపుతున్నారని కొందరు వాపోతున్నారు. రెండ్రోజుల క్రింతం వినుకొండ పట్టణంలోని రెండు గ్యాస్ ఏజెన్సీల వద్ద వినియోగదారులు ప్రశ్నించి రెవెన్యూ కార్యాలయంలో ఫిర్యాదు చేసినా సివిల్ సప్లయీస్ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి.

స్వచ్ఛ నరసరావుపేటకు అన్ని విధాలా సహకారం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : నరసరావుపేటను స్వచ్ఛంగా మార్చేందుకు ఏ సహకారమైనా అందిస్తానని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. పట్టణంలో పట్టాభి రామస్వామి కళ్యాణ మండపంలో మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో మునిసిపల్ పారిశుధ్య కార్మికులు, శానిటరీ సెక్రటరీలు, మేస్త్రులు, మున్సిపల్ డ్రైవర్లు, అధికారులతో మంగళవారం సమీక్షించారు. గత ఐదేళ్లలో 10 మందికి పైగా కమిషనర్లు మారినా పాలకుల్లో చిత్తశుద్ధి లేకపోవడంతో పట్టణం అపరిశుభ్రతకు నిలయంగా నిలిచిందన్నారు. ఇకపై మెరుగైన సదుపాయాలు కల్పించడానికి ప్రభుత్వ పరంగా కావాల్సిన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తానన్నారు. కార్మికుల నుండి ఉద్యోగుల వరకు ఎవరికి ఏ సమస్య వచ్చినా అండగా ఉంటానన్నారు. రెండు,మూడు నెలల వ్యవధిలోనే మార్పు స్పష్టంగా కనిపించేలా చేయాలని, అధికారులు, సిబ్బంది, కార్మికులు బాధ్యతగా పని చేయాలని చెప్పారు. సమీక్షలో మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ సుబ్బరాయ గుప్తా, మాజీ వైస్ చైర్మన్ మీరావాలి, రాష్ట్ర గోల్డ్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు కపిలవాయి విజయ్ కుమార్ పాల్గొన్నారు.

ఐదేళ్ల తర్వాత ఒకటో తేదీన జీతం : టిడిపి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : గత ప్రభుత్వ పాలనలో సకాలంలో వేతనాలు రాక ఉద్యోగులు ఇబ్బందులకు గురయ్యారని, సరిగ్గా ఐదేళ్ల తర్వాత జులై మొదటి తేదీన వేతనాలు చెల్లించడంతో ప్రభుత్వ ఉద్యోగుల మోములో ఆనందం వెల్లివిరుస్తోందని టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మలపాటి శ్రీధర్ అన్నారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని టిడిపి జిల్లా కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. గత ప్రభుత్వ అసమర్థ పాలనలో ప్రభుత్వ ఉద్యోగులు 'అమ్మో 1వ తారీఖు' సినిమాను తలపించేలా కష్టాలు ఎదుర్కొన్నారన్నారు. ప్రస్తుతం జులై 1వ తేదీన వేతనాలు బ్యాంక్ ఖాతాకు జమ కావడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రభుత్వ ఉద్యోగులతో పాటు కాంటాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు 1వ తేదీన వేతనాలు చెల్లించినట్లు చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో కాంటాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు 2, లేదా 3 నెలలకు ఒకసారి వేతనాలు వచ్చే పరిస్థితి ఉండేదన్నారు. రాజకీయ లబ్ధి పొందాలన్న ఉద్దేశంతో నాడు సామాజిక పింఛన్ల కోసం మండుటెండలో, వడగాల్పుల్లో వృద్ధులను తిప్పి 34 మంది మరణాలకు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కారకులయ్యారని ఆరోపించారు. నాడు పింఛన్ల పంపిణీకి మూడ్రోజులు పడితే ఇప్పుడు ఒక్కరోజులో 95 శాతం పూర్తి చేశామని చెప్పారు.

పెండింగ్ కేసులను విచారణ చేయండి

ప్రజాశక్తి - విజయపురిసౌత్ : డిజిపి ద్వారక తిరుమలరావును ఆయన కార్యాలయంలో టిడిపి పల్నాడు జిల్లా ఎస్సీఎసల్ అధ్యక్షులు ఎస్.కుమార్ మంగళవారం కలిసి సత్కరించారు. గత ఐదేళ్లలో పల్నాడు జిల్లాలో ఎస్సీ, ఎస్టీలపై దాడులు, దౌర్జన్యాలు, మహిళపై అత్యాచారాలు జరిగాయని చెప్పారు. వీటిపై జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్లలో నమోదైన కేసులను త్వరితగతిన విచారణ చేపట్టి, దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు. బాధితులకు పరిహారం ఇప్పించాలని కోరారు.

రేషన్ షాపుల ద్వారానే సరుకులు

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల పట్టణం, రూరల్‌లో ఉన్న రేషన్ షాపులను రెవెన్యూ, సచివాలయ సిబ్బంది స్వాధీనంలోకి తీసుకుని వారి నిర్వహణలో ఈ నెల నుండి రేషన్ పంపిణీ చేయనున్నట్లు తహశీల్దార్ డి.మంజునాథ్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ డి.వెంకటదాసు తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో వారు మంగళవారం విలేకర్లతో మాట్లాడారు. పట్టణంలో, రూరల్ పరిధిలోని 65 రేషన్ షాపులున్నాయని, ఇప్పటి వరకు పంపిణి చేసే రేషన్ డీలర్లు ప్రభుత్వం మారటంతో స్వచ్ఛందంగా తప్పుకున్నట్లు తెలిపారు. జూలై నుండి రేషన్ పంపిణిని తాత్కలిక డీలర్లు ద్వారా చేపడుతున్నామని, త్వరలో నిబంధనల ప్రకారం డీలర్లను నియమించి వారి ద్వారా రేషన్ పంపిణీ చేస్తామని చెప్పారు.

రైస్ మిల్లులో అధికారుల తనిఖీ

ప్రజాశక్తి - నకరికల్లు

మండల కేంద్రమైన నకరికల్లులోని సుదర్శన రైస్ ట్రేడర్స్‌లో పల్నాడు జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ సిహెచ్ లక్ష్మీనారాయణ మంగళవారం తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించడంతోపాటు మిల్లులోని బియ్యం నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపించారు. తూకంలో తేడాల్లేకుండా బియ్యం అమ్మాలని, అక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. తనిఖీల్లో తహశీల్దార్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

డయేరియా కేసులు నమోదు కావడానికి వీల్లేదు : ఎంపిపి

మాట్లాడుతున్న ఎంపిపి సంపూర్ణమ్మ

ప్రజాశక్తి- రెంటచింతల

ఏ గ్రామంలోనూ డయేరియా కేసులు నమోదు కావడానికి వీల్లేదని, పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంపీటీసీలను ఎంపిపి పి.సంపూర్ణమ్మ కోరారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తర్వాత మండల పరిషత్ సర్వసభ్య సమావేశం తొలిసారిగా మంగళవారం నిర్వహించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన ఎంపిపి మాట్లాడుతూ సన్న, చిన్న కారు రైతులు పండ్ల తోటల పెంపకానికి ముందుకొస్తే నూరు శాతం సబ్సిడీ ఉందన్నారు. పలువురు ఎంపిటిసిలు మాట్లాడుతూ ప్రతి 15 రోజులకు ఓసారి ఓవర్ హెడ్ ట్యాంకులను శుభ్రం చేసి క్లోరినేషన్ చేయాల్సి ఉన్నా ఆ పని చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎపిఒ జయచంద్ర మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు రూ.2.59 లక్షల పని దినాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటివరకు 1.25 లక్షల పనిదినాలు కల్పించినట్లు తెలిపారు. ఎంపిడిఒ శంకర్రావు మాట్లాడుతూ ఆగస్టు 30 వరకు డయేరియా మాసోత్సవాలు నిర్వహిస్తామన్నారు. మండల వ్యవసాయ అధికారి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ 130 క్వింటాళ్ జీలుగు విత్తనాలు వచ్చాయని, రైతులు తమ వంతు వాటాగా 98 రూపాయలు చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ రాజ్ డిఇ పి.శ్రీనివాస్‌రెడ్డి, వైఎస్ ఎంపిపి శౌరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ నరేంద్రారెడ్డి, శ్రీనివాసరావు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

డెంగీనివారణపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి - మాచర్ల : డెంగీ వ్యతిరేక మాసోత్సవంలో భాగంగా మలేరియా శాఖ ఆధ్వర్యంలో పట్టణంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. సూపర్‌వైజర్ టి.నాగేశ్వరరావు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రత పాటించాలన్నారు. నీటి నిల్వలను వారానికి రెండుసార్లు శుభ్రపర్చుకోవాలని, ప్రతి శుక్రవారంను డ్రై డేగా పాటించాలని ప్రజలకు సూచించారు. దోమల నుండి రక్షణకు దోమతెరలను వాడాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో ఇంటి లోపల, ఇంటి బయట నీరు నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ సెక్రటరీలు, ఆశాలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వినుకొండ : సీజనల్ వ్యాధులైన డయేరియా, మలేరియా, డెంగీ తదితర వ్యాధులపై మండలంలోని పెదకంచెర్ల జెడ్పి పాఠశాలలో మంగళశారం అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఎంసి ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిడబ్ల్యూఎస్‌సి పల్నాడు నుండి కన్సల్టెంట్స్ రమేష్ పాల్గొని మాట్లాడారు. వాంతులు, విరోచనాలు, అవుతున్న సందర్భాల్లో దగ్గరలోని ప్రభుత్వాసుపత్రిలో కానీ లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కానీ లేదా తమకు సమీపంలోని ఆశ కార్యకర్తనుగాని వెంటనే సంప్రదించి తగు వైద్య సేవలు పొందాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ మోహన్‌చంద్, ఎఎన్‌ఎం దీవెనమ్మ, హెచ్‌ఎం శ్రీరాములు నాయక్, ఇఎ సాయిచంద్ పాల్గొన్నారు.

రవికుమార్‌కు పివి నరసింహారావు పురస్కారం

ప్రజాశక్తి-సత్తెనపల్లి : కరీంనగర్ తెలుగు వెలుగు సాహితీ వేదిక గ్రేటర్ వరంగల్ వారిచే కరీంనగర్ ఫిల్మ్ సొసైటీ ఆడిటోరియంలో ఇటీవల ఆంధ్ర, తెలంగాణ, ఒరిస్సా తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర స్థాయిలో వివిధ రంగాల్లో ప్రావీణ్యం పొందిన వారికి పురస్కారాలు ప్రదానం చేశారు. ఇందులో భాగంగా సత్తెనపల్లికి చెందిన పౌరాణిక కళాకారుడు బెజగం రవికుమార్‌కు మాజీ ప్రధాని పి.వి.నరసింహారావు పౌరాణిక నటకళా రత్న జాతీయ పురస్కారం లభించింది. రవికుమార్ ఇప్పటి వరకూ 36 వరకు పురస్కారాలు లభించడంపై పలువురు అభినందనలు తెలిపారు.

మెరుగైన వైద్య సదుపాయం అందేలా మరింత కృషి

తెనాలి ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన మంత్రి నాదెండ్ల మనోహర్

ప్రజాశక్తి - తెనాలి రూరల్

పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో అలసత్వం వహించొద్దని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. తెనాలి ప్రభుత్వ ఆసుపత్రిని మంత్రి మంగళవారం సందర్శించారు. ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ టి సౌభాగ్యవాణి, డాక్టర్ జె హనుమంతరావు, డాక్టర్ పి మల్లికార్జున రావు లను ఆసుపత్రిలో అందిస్తున్న సేవలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రసూతి, పిడియాట్రిక్, నవజాత శిశు సంక్షేమ కేంద్రాలతో పాటు అత్యవసర చికిత్స, ఫిజియోథెరపీ, ఆర్థోపెడిక్, ఓపి విభాగాలను విస్తతంగా పరిశీలించారు. ప్రసూతి విభాగంలో అందుతున్న వైద్య సేవలను నేరుగా బాలింతలను అడిగి తెలుసుకున్నారు. రోగులకు సరఫరా చేస్తున్న పౌష్టికాహారం వివరాలపై ఆరా తీశారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో జరుగుతున్న వివిధ అభివద్ధి పనులను సివిల్ డిపార్ట్మెంట్ అధికారులతో కలసి పరిశీలించారు. విలేఖర్ల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో అలసత్వం వహించొద్దని డాక్టర్లకు సూచించారు. ప్రస్తుతం 200 పడకలతో పాటు తల్లి పిల్లలకు కొత్తగా నిర్మించిన 100 పడకలు బెడ్లు ఉన్నాయని అన్నారు. త్వరలో మరో వంద పడకల అత్యవసర వైద్య సేవల నిమిత్తం నిర్మాణం జరుగుతుందన్నారు. అందరికీ ఆరోగ్యం నినాదంతో డాక్టర్లు మెరుగైన వైద్యం చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యం ప్రజలకు మరింత నమ్మకం కలిగేలా వైద్యులు తమ సేవలను అందించాలన్నారు. ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలపై పెద్ద ఎత్తున ప్రచారం జరగాలని అప్పుడే రోగులు ప్రభుత్వ ఆసుపత్రులకు చేరి వైద్యం పొందగలరన్నారు. హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీలో నిధులు లేకపోయినా ఆసుపత్రి అభివద్ధికి మరింత కషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. రూ 16 కోట్లు నిధులతో ఆసుపత్రి ఆవరణలో పలు విభాగాల నిర్మాణాలు చేపట్టామని అన్నారు. అవసరమైతే రూ 30 కోట్ల నిధులను అదనంగా మంజూరు చేసి ఆసుపత్రిలో అత్యవసర ఆధునిక పరికరాలను సమకూర్చటానికి ఏర్పాట్లు చేస్తామన్నారు. ప్రస్తుతానికి వెయ్యి ఓపిల వైద్యాన్ని మరింత పెంచాల్సిన ఆవశ్యకత ఆసుపత్రి అధికారులపై ఉందన్నారు. ప్రసూతి ఆపరేషన్లను మెరుగు పరచాలన్నారు. అంతే కాకుండా మున్సిపల్ అధికారులు సహాయంతో ఆసుపత్రి ఆవరణలో చెట్లను నాటి రోగులకు ఆరోగ్యవంతమైన వాతావరణం కలిగించేలా సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. అత్యవసర చికిత్సల కోసం వేరొక ప్రాంతానికి వెళ్లకుండా పూర్తి వైద్యం అందేలా కషి చేయాడానికి కషి చేస్తామన్నారు. ఆసుపత్రిలో రోగులకు ఉత్తమ వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్లను అభినందించారు. మున్సిపల్ కమిషనర్ శేషన్న, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ పవని ప్రియాంక పాల్గొన్నారు.

ప్రసూతి విభాగంలో బాలింతలను అడిగి వివరాలు తెలుసుకుంటున్న మంత్రి నాదెండ్ల మనోహర్

వర్షాకాలంలో వాహనాలు జాగ్రత్తగా నడపాలి

ప్రజాశక్తి-గుంటూరు

వర్షాకాలం, శీతాకాలంలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా డ్రైవర్లు తగిన జాగ్రత్తలు పాటిస్తూ వాహనాలు నడపాలని జిల్లా ప్రజారవాణా అధికారి యం.రవికాంత్ అన్నారు. మంగళవారం ఆర్టీసి బస్టాండ్లో వర్షాకాలం, శీతాకాలంలో ప్రమాదాలు జరకుండా వాహనాలు నడపటంపై డ్రైవర్లు, కండక్టర్లతో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అవగాహన కరపత్రాన్ని ఆవిష్కరించారు. డీజిల్ ఆదా చేయటానికి పలు సూచనలు చేశారు. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలన్నారు. కార్యక్రమంలో గుంటూరు-1, గుంటూరు-2 డిపో మేనేజర్లు, సూపర్వైజర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సిబ్బందితో కలిసి కరపత్రాలు ఆవిష్కరిస్తున్న జిల్లా ప్రజారవాణా అధికారి

ప్రజాదర్బార్కు విన్నపాల వెల్లువ

ప్రజాశక్తి-తాడేపల్లి

రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ నిర్వహిస్తున్న 'ప్రజాదర్బార్'కు మంగళగిరితో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల నుంచి విన్నపాలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్ర నలుమూలల నుంచి వస్తున్న ప్రజలు ఉండవల్లి నివాసంలో లోకేష్ను కలిసి తమ సమస్యలను విన్నవించుకుంటున్నారు. ప్రతిఒక్కరి వినతులను స్వీకరిస్తున్న మంత్రి నారా లోకేష్ వారికి భరోసా ఇస్తున్నారు. ఆయా సమస్యలపై సిబ్బందికి అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేస్తున్నారు. గత ప్రభుత్వంలో ఉపాధ్యాయ బదిలీ ఉత్తర్వులు పొంది, ఎన్నికల కోడ్ కారణంగా నిలిచిపోయిన ఉత్తర్వుల అమలుకు చర్యలు తీసుకోవాలని పలువురు ఉపాధ్యాయులు కోరారు. తమ కుమార్తె వికలాంగ పెన్షన్ను ఎలాంటి కారణం లేకుండా గత ప్రభుత్వం తొలగించిందని, తిరిగి పునరుద్ధరించాలని ఉండవల్లికి చెందిన వి.సుజాత విజ్ఞప్తి చేశారు. విద్యుత్ బిల్లు ఎక్కువ వచ్చిందనే కారణంతో గత ప్రభుత్వం తొలగించిన వికలాంగ పెన్షన్ను పునరుద్ధరించాలని ఉండవల్లికి చెందిన కె.ఇందిర కోరారు. భర్త లేని తనకు ఒంటరి మహిళ పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని మంగళగిరికి చెందిన బి.ధనలక్ష్మి విన్నవించారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ భవన స్థలానికి పొజిషన్ సర్టిఫికెట్ మంజూరు చేయాలని సీతానగరానికి చెందిన భవన నిర్మాణ కార్మికులు కోరారు. కేనర్స్తో బాధపడుతున్న తమ కుమారుడి వైద్యానికి ఆర్థికం సాయం అందించి ఆదుకోవాలని ఉండవల్లికి చెందిన రమేష్ విజ్ఞప్తి చేశారు. నిరుపేద అయిన తాను నర్సింగ్ చదివానని, తనకు స్టాఫ్ నర్స్గా ఉద్యోగ అవకాశం కల్పించాలని ఉండవల్లికి చెందిన పూడి పద్మావతి కోరారు. గుంటూరు జిల్లా ఎస్సీ ఫైనాన్స్ కార్పోరేషన్ అధికారులు తనకు మంజూరు చేసిన రుణాన్ని 15 నెలలుగా పెండింగ్లో పెట్టారని, కలెక్టర్ ద్వారా మంజూరు చేయించాలని మంగళగిరికి చెందిన బేతపూడి హైనీ విజ్ఞప్తి చేశారు. తాడేపల్లి ఐవోసీ ఎదురుగా ఉన్న ఇండస్ట్రియల్ ఏరియాలో రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, మంచినీటి వసతి కల్పించాలని తాడేపల్లి ఎంఎస్ఎంఈ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు కోరారు. ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని లోకేష్ వారికి భరోసా ఇచ్చారు.

వర్సిటీ సమస్యలను పరిష్కరించాలని రిజిస్ట్రార్కు టిఎన్ఎస్ఎఫ్ వినతి

ప్రజాశక్తి - ఎఎన్యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం లోని విద్యార్థుల హాస్టల్ సమస్యలపై టిఎన్ఎస్ఎఫ్ నాయకులు మంగళవారం ఇంచార్జ్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సంధ్య కోల్ కు సమస్యలను వివరించారు. ఇంజనీరింగ్ కాలేజ్ హాస్టల్, పీజీ హాస్టల్ మెస్లో నాణ్యమైన పౌష్టికమైన ఆహారం విద్యార్థులకు అందజేయాలని కోరారు. శుభ్రతలోను ఎన్నో లోపాలు ఉన్నాయని వర్కర్లు సరిగ్గా పట్టించుకోవటం లేదని తెలియజేశారు. రెసిడెన్షియల్ వార్డెన్స్ పూర్తి సమయం హాస్టల్లో ఉండకుండా తమకు అనుకూల సమయంలో వచ్చి వెళ్తున్నారు. వారు పూర్తిగా 24 గంటలు హాస్టల్లో ఉండకపోవడంపై విద్యార్థులు అభ్యంతరం వ్యక్తం చేశారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సంధ్య కోల్ అధికారులతో మాట్లాడి వారు తమ విధుల్ని సక్రమంగా చేయాలని , రెసిడెన్షియల్ వార్డెన్స్ 24/7 హాస్టల్స్ లో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. సమస్యలపై సానుకూలంగా స్పందించి సమస్యలు తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. తక్షణమే స్పందించిన రిజిస్ట్రార్ కు టిఎన్ఎస్ఎఫ్ నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు బత్తుల హేమంత్ కుమార్ రాష్ట్ర నాయకులు కొర్రపాటి అభిషేక్ ప్రధాన కార్యదర్శి హరీష్, ఎస్డి గౌస్, రాకేష్ ,అఖిల్ ,స్వామి,తేజ బాబు ,తిరుపతిరావు, గోపి, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

శ్మశానాన్ని బాగు చేయాలి

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లిలోని సమాధుల తోటలను బాగు చేయించాలని మాదిగ కార్యాచరణ సంక్షేమ సంఘం నాయకులు మంగళవారం డిప్యూటీ కమిషనర్ శివారెడ్డిని కలిశారు. సమాధులు తోటల్లో పెద్దఎత్తున ముళ్ల చెట్లు పెరగడంతో పాటు మత, మూత్ర విసర్జన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొంత మంది అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని డిప్యూటీ కమిషనర్ శివారెడ్డిని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో జి.సుధాకర్, కె.మోహన్, బి.క్రీస్తుదాసు ఉన్నారు.

ఎన్ఆర్ఐ కోటా దరఖాస్తులకు ఆహ్వానం

ప్రజాశక్తి - తాడికొండ

ఆచార్య ఎన్జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కళాశాల్లో 2024 -25 విద్యా సంవత్సరమునకు వ్యవసాయ, అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ ఫుడ్ టెక్నాలజీ, కమ్యూనిటీ సైన్స్ ప్రవేశాలకు ఎన్ఆర్ఐ కోటా క్రింద దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ జి. రామచంద్రరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 4వ తేదీ నుండి వెబ్ సైట్ అందుబాటులో ఉంటుందని. మరిన్ని వివరాలకు విశ్వవిద్యాలయం వెబ్సైటు angrau.ac.in సంప్రదించాలని పేర్కొన్నారు.

ఎమ్మెల్యే రామాంజనేయులును కలిసిన జర్నలిస్టులు

జర్నలిస్టులకు అండగా ఉంటా

ప్రజాశక్తి-గుంటూరు

జర్నలిస్టులకు అండగా ఉంటానని ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు హామీనిచ్చారు. స్థానిక సాయిబాబా రోడ్డులోని ఎమ్మెల్యే నివాసంలో మంగళవారం గుంటూరు జర్నలిస్టులు ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువాతో సత్కరించి పూలబొకే అందించి అభినందించారు. ప్రత్తిపాడు నియోజకవర్గ పరిధిలోని చౌడవరం జర్నలిస్టు కాలనీ సమస్యలు, అభివృద్ధి ప్రతిపాదనలపై జర్నలిస్టు నాయకులు ఎమ్మెల్యేతో చర్చించారు. చౌడవరం జర్నలిస్టు కాలనీలో ప్రస్తుతం రోడ్ల నిర్మాణం, బోర్ల ఏర్పాటు పూర్త అయ్యిందని, సైడ్డ్రైన్లు, విద్యుత్పోల్స్ తదితర సౌకర్యాల కల్పనపై ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. చౌడవరం జర్నలిస్టు కాలనీని త్వరలోనే సందర్శిస్తానని, జర్నలిస్టుల అభివృద్ధికి సంబంధించిన అన్ని విషయాలలో తాను అండగా ఉంటానని ఎమ్మెల్యే హామీనిచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు పొగర్తి నాగేశ్వరరావు, ఎం.మురళీ మోహన్, సీనియర్ జర్నలిస్టులు నాగరాజు, కార్తీక్రెడ్డి, మస్తాన్ నాయుడు, సైదావలి, రంగారావు, రాజేంద్రప్రసాద్ ఉన్నారు.

ఆశా వర్కర్ల సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ పి అనూష

డయేరియా నివారణ పై అవగాహన కల్పించాలి : డాక్టర్ అనూష

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి గణపతి నగర్లోని ఇందిరా నగర్ యూపీహెచ్సీలో ఆశా డే కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఇందిరానగర్, మార్కండేయ కాలనీ యూపీహెచ్సీల ఏఎన్ఎంలు, ఆశా వర్కర్ల సమావేశం జరిగింది. హెల్త్ సెంటర్స్ మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ పీ అనూష, డాక్టర్ ఎన్ ప్రియాంక ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులపై ప్రజలను అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వం జూలై, ఆగస్టు నెలలు స్టాప్ డయేరియా కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. ప్రభుత్వం 0-5 సంవత్సరాల లోపు పిల్లలలో డయేరియా వలన డెత్ ఉండకూడదనే ఉద్దేశంతో స్టాప్ డయేరియా కార్యక్రమం చేపట్టిందన్నారు. ఏఎన్ఎంలు, ఆశాలు ఇంటింటికి వెళ్లి ప్రతి ఇంటికి రెండు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, 5 జింక్ టాబ్లెట్లు ఇచ్చి డయేరియా రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, లక్షణాలు కనిపిస్తే ఎప్పుడు హెల్త్ సెంటర్లకు వెళ్లాలి అనే విషయాలను వారికి అవగాహన కల్పించాలన్నారు. అంగన్వాడి సెంటర్స్ లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, జింక్ టాబ్లెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. సమావేశంలో ఇటీవల హెల్త్ అడ్మినిస్ట్రేటివ్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్ మంగళగిరి యూనిట్ కోశాధికారిగా ఎన్నికైన ఇందిరానగర్ యూపీహెచ్సీకి చెందిన సూపర్వైజర్ శ్రీమతి వెలగపూడి జయలక్ష్మిని ఘనంగా సత్కరించారు.

పల్నాడు జిల్లాలో ఎరువులు కొరత లేదు

పల్నాడు జిల్లా వ్యవసాయాధికారి మురళీ

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

పల్నాడు జిల్లాలో ఎరువులు కొరత లేదని పల్నాడు జిల్లా వ్యవసాయ అధికారి ఐ.మురళీ తెలిపారు. సత్తెనపల్లి వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడారు. ఖరీఫ్ సీజన్లో 3లక్షల 17వేల మెట్రిక్ టన్నుల వివిధ రకాల ఎరువులు అవసరం అవుతాయని తెలిపారు. ప్రస్తుతం 80వేల మెట్రిక్ టన్నుల ఎరువులు రైతులకు అందుబాటులో ఉంచినట్లు వెల్లడించారు. 18లక్షల మిరప విత్తనాల ప్యాకెట్లు, 7లక్షల 60వేల పత్తి విత్తనాల ప్యాకెట్లు సిద్ధం చేసినట్లు తెలిపారు. గత ఏడాది జిల్లాలో 55వేలు సిసిఆర్సీ కార్డులు పంపిణీ లక్ష్యం కాగా కౌలు రైతులకు 53 వేల కార్డులు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. ఈ ఖరీఫ్ సీజన్లో 65వేల కార్డులు పంపిణీ చేయాలని లక్ష్యంకాగా ఇప్పటి వరకు 10వేల గుర్తింపు కార్డులు కౌలు రైతులకు అందచేసినట్లు చెప్పారు.

ఐటిఐ కాలేజీల్లో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరణ

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు జిల్లాలోని ఐటిఐ కాలేజిలలో రెండో విడత ప్రవేశాల కోసం అర్హులైన అభ్యర్థులు **iti.ap.gov.in** వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని గుంటూరు ప్రభుత్వ ఐటిఐ సహాయ సంచాకులు బిఎస్ఎస్ఎస్వి ప్రసాద్ ఒక ప్రకటనలో తెలియజేశారు. అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈనెల 24వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు నమోదు చేసుకోవాలన్నారు. నెట్‌సెంటర్‌లోగానీ, దగ్గరలోని ప్రభుత్వ ఐటిఐ కాలేజిలో ఆన్‌లైన్ చేసుకోవచ్చన్నారు. రిజిస్ట్రేషన్ తర్వాత 25, 27, 28 తేదీల్లో వెరిఫికేషన్ ఉంటుందన్నారు. టెన్త్ మార్కుల జాబితా, క్యాస్ట్ సర్టిఫికెట్, టిసి, ఆధార్ (విద్యార్థి, తల్లిదండ్రులది), విద్యార్థి ఫోటో, మెయిల్ ఐడి, ఫోన్ నంబర్స్ (విద్యార్థి, తల్లిదండ్రులది), రెసిడెన్షియల్ అడ్రస్‌తో ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలన్నారు.

ఆర్‌విఆర్ అండ్ జెసి విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రముఖ అంతర్జాతీయ సాఫ్ట్‌వేర్ కంపెనీ కాగ్నిజెంట్ కంపెనీ నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో తమ కళాశాలలో వివిధ విభాగాలకు చెందిన 14 మంది విద్యార్థులు రూ.14 లక్షల ప్యాకేజితో ఉద్యోగాలు లభించాయని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం ఉద్యోగాలు పొందిన విద్యార్థులను కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, కళాశాల సిబ్బంది అభినందించారు. తమ కళాశాలలో ఇప్పటి వరకూ జరిగిన వివిధ కంపెనీల ప్రాంగణ ఎంపికల్లో కంప్యూటర్ సైన్స్ విభాగాల విద్యార్థులతోపాటు, సివిల్, కెమికల్ విభాగం విద్యార్థులు కూడా వివిధ అంతర్జాతీయ కోర్ కంపెనీలతోపాటు సాఫ్ట్‌వేర్ కంపెనీలలో భారీ ప్యాకేజితో అధిక సంఖ్యలో ఉద్యోగాలు లభించాయన్నారు. ముఖ్యంగా కెమికల్ ఇంజినీరింగ్ విద్యార్థులకు పినాకిల్ కంపెనీలో రూ.6 లక్షల ప్యాకేజితో, డెక్కన్ కెమికల్స్ కంపెనీలో రూ.4 లక్షల ప్యాకేజితో, సివిల్ విద్యార్థులకు మ్యాట్రిక్స్, స్కైలైన్ ఇన్‌ఫ్రా, అసిమి గ్రేడ్, సిటిఎస్ కంపెనీలలో రూ.4లక్షల ప్యాకేజితో ఉద్యోగాలు లభించాయన్నారు. తమ కళాశాలలో విద్యను అభ్యసించే ప్రతి విద్యార్థి ఉజ్వల భవిష్యత్ లక్ష్యం అని, ఆ దిశగా రూపొందించే కార్యాచరణ ద్వారానే అన్ని విభాగాల విద్యార్థులకు ఉద్యోగాలు సాధించుకోవటం సులభతరం అవుతుందని కళాశాల ట్రెజరర్ డాక్టర్ కొండబోలు కృష్ణప్రసాద్ అన్నారు.విద్యార్థులను అభినందించిన వారిలో ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, డైరెక్టర్లు డాక్టర్ కె.రవీంద్ర, డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు తదితరులున్నారు.

పరిశోధనా ప్రచురణలపై చలపతిలో అవగాహన సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న అరుణ్ శర్మ

చలపతి ఫార్మసీ కాలేజిలో మంగళవారం 'డెవలప్ మెంట్ ఆఫ్ పొటెన్షియల్, నెక్స్ట్ జనరేషన్ స్మాల్ మాలిక్యుల్ థెరపిటిక్స్ ' అనే అంశంపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు యుఎస్ఎలోని పెన్‌స్టేట్ మెడికల్ స్కూల్ ప్రొఫెసర్ డాక్టర్ అరుణ్ .కె.శర్మ, నాగాలాండ్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ దీపక్ సిన్హా హాజరై ప్రసంగించారు. అరుణ్‌శర్మ మాట్లాడుతూ క్యాన్సర్, న్యూరోజనరేటివ్ డిజార్డర్స్ వంటి సంక్లిష్ట వ్యాధులను లక్ష్యంగా చేసుకొనే సామర్థ్యంతో తదుపరి తరం చిన్న మాలిక్యుల్ థెరప్యూటిక్స్ వైద్య పరిశోధనలో విప్లవాత్మక మార్పులు చేస్తున్నాయని తెలిపారు. ఈ అణువులు నిర్మాణాత్మకంగా విభిన్నంగా ఉంటాయని, గతంలో చికిత్స చేయలేని పరిస్థితుల్లో ఖచ్చితమైన జోక్యాలను అనుమతిస్తుందని తెలిపారు. డాక్టర్ దీపక్ సిన్హా మాట్లాడుతూ పరిశోధన ప్రచురణలలో నాణ్యత మెరుగుదల ఖచ్చితత్వం, విశ్వసనీయత కోసం కఠినమైన పీర్ సమీక్షతో ప్రారంభం అవుతుందన్నారు. మెథడాలజీ, డేటా సోర్స్‌లలో పారదర్శకత పునరుత్పత్తి, నమ్మకాన్ని ప్రోత్సహిస్తుందన్నారు. పరిశోధకుల మధ్య సహకారం విభిన్న దృక్కోణాలను తెస్తుందన్నారు. ఓపెన్ యాక్సెస్ విస్తృత నిశ్చితార్థం, పరిశీలనను ప్రోత్సహిస్తుందని చెప్పారు. నాణ్యత మెరుగుదలకు దారితీస్తుందన్నారు. కార్యక్రమానంతరం విచ్చేసిన అతిథులను కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నాదెండ్ల రామారావు, చలపతి ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకుడు వై.వి.ఆంజనేయులు ఘనంగా సత్కరించారు.

పింఛను ఇవ్వకుండా వేధిస్తున్నారు

టిడిపి నాయకులపై ఆర్‌డిఒకు లబ్ధిదారుల ఫిర్యాదు

ప్రజాశక్తి- పల్నాడు జిల్లా

డి.ఆర్.ఓ కు ఫిర్యాదు చేస్తున్న లబ్ధిదారులు

సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 1వ తేదీన ఇంటింటికి తిరిగి పెన్షన్ పంపిణీ చేస్తే రొంపిచర్ల మండలం పరగటిచర్ల గ్రామంలో టిడిపి నాయకులు, మాజీ సర్పంచ్ చిగురిపాటి ఆదినారాయణ ఇంటి వద్దకు వచ్చి పెన్షన్ తీసుకోవాలని గ్రామంలో చాటింపు వేయించారని పలువురు లబ్ధిదారులు ఆరోపించారు. ఈ మేరకు మంగళవారం కలెక్టరేట్‌లో డి.ఆర్.ఓ వినాయకంకు లబ్ధిదారులు ఫిర్యాదు చేశారు. పెన్షన్ కోసం ఇంటికి ఇంటి వద్దకు వెళ్లిన లబ్ధిదారులను దుర్భాషలాడుతూ పెన్షన్ ఇస్తున్నారని దీనిపై మనస్థాపానికి గురై కొందరు ఇంటికి వెళ్లి పెన్షన్ తీసుకునేందుకు నిరాకరించగా మాజీ సర్పంచ్ ఇంటికి వస్తేనే పెన్షన్ ఇస్తామని లేకుంటే పెన్షన్ రద్దు చేస్తామని బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఇంటింటికి తిరిగి పెన్షన్ పంపిణీ చేయాల్సిన గ్రామ సచివాలయ సిబ్బంది సైతం గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు మాజీ సర్పంచ్ చిగురుపాటి ఆదినారాయణ ఇంట్లోనే కూర్చొని పెన్షన్ పంపిణీకి కార్యక్రమం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై లబ్ధిదారులు కొందరు మాట్లాడుతూ కాళ్లు నొప్పులు అయినప్పటికీ కష్టంగా సర్పంచ్ ఇంటికి వెళ్లి వరుసలో నిలుచున్నానని తన వంతు వచ్చినప్పుడు మళ్ళీ రావాలని హుకుం జారీ చేశారని ఒక్క రోజే 4 సార్లు ఇలాగే చేశారని దీంతో తను తీవ్రంగా మనస్థాపానికి గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. అధి. కారులు స్పందించి ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం సచివాలయ సిబ్బంది చేత ఇంటి వద్దనే పెన్షన్ పంపిణీ చేసేలా చర్యలు చేపట్టాలని లబ్ధిదారులు కోరారు. కార్యక్రమంలో లబ్ధి దారులు కామినేని వెంకయ్య, కోమటినేని ఏడు కొండలు, గోపిదేశి సుబ్బారావు, ఎస్ జానకమ్మ ఫిర్యాదు చేసిన వారిలో ఉన్నారు.

వార్డు రెవెన్యూ సెక్రెటరీకి ఛార్జి మెమో

ప్రజాశక్తి-గుంటూరు

ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లను లబ్దిదారులకు పంపిణీ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన మంగళగిరి సచివాలయ వార్డు రెవెన్యూ సెక్రెటరీ కె.శ్రీనివాసరావుపై చార్జెస్ ఫ్రేమ్ చేస్తూ జిల్లా కలెక్టర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కమిషనర్ ఇచ్చిన విచారణ నివేదిక మేరకు కె.శ్రీనివాసరావుపై చార్జెస్ ఫ్రేమ్ చేయడం జరిగిందన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను వార్డు పరిధిలోని లబ్దిదారుల ఇంటి వద్దకే వెళ్ళి పంపిణీ చేయాలని ఉన్నతాధికారులు జారీ చేసిన ఆదేశాలను పాటించకుండా లబ్దిదారులకు, జిల్లా యంత్రాం గానికి తీవ్ర అసౌకర్యాన్ని కల్పించినట్లు తెలిపారు. ఉత్తర్వులు అందిన పది రోజులలోపు సంజాయిషీ ఇవ్వాలని పేర్కొన్నారు.

జిజిహెచ్‌లో మౌలిక వసతుల కల్పన

సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రభుత్వ ఆసుపత్రిలో గత ఏడాది నుంచి ఊహించని విధంగా అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ చెప్పారు. సూపరింటెండెంట్‌గా డాక్టర్ కిరణ్ కుమార్ ఉద్యోగ బాధ్యతలు స్వీకరించి ఏడాది పూర్తి చేసిన సందర్భంగా పలువురు వైద్యులు, వైద్య సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు. రోగుల సహాయకునితో కల్సి సూపరింటెండెంట్ కేక్ ను కట్ చేశారు. డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ గోవిందా నాయక్ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ జరగని విధంగా అభివృద్ధి జరిగిందన్నారు. ప్రభుత్వ వైద్యుల సంఘం కార్యదర్శి డాక్టర్ రమేష్ మాట్లాడుతూ ప్రతిరోజూ వార్డుల్లో తిరుగుతూ వైద్యులకు అవసరమైన సదుపాయాలను సమకూర్చడంలో ఎంతో బాధ్యతగా చేసారని కొనియాడారు. సివిల్ సర్జన్ ఆర్ ఎం ఓ డాక్టర్ సతీష్ కుమార్ మాట్లాడుతూ ఆసుపత్రిలో అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టారని చెప్పారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి ఇప్పటి వరకు అయిదు కోట్ల తో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. ముఖ్యంగా అడ్వాన్స్డ్ ఐసియు ను పూర్తి హంగులతో ఆధునీకరించినట్లు, ప్రత్యేకంగా 11 ఓపి కేంద్రాలను ప్రారంభించామని రోగుల సహాయకుల కోసం రేకుల షెడ్డు నిర్మించామని చెప్పారు. మహాప్రస్థానం ప్రతి ఒక్కరికి అందుబాటులోకి తీసుకుని వచ్చామని మృతదేహాలను వారి గమ్యస్థానాలకు చేర్చడం పై సంతోషం వ్యక్తం చేశారు. మహాప్రస్థానంను పక్కా గా అమలు చేయడం వల్ల ప్రైవేట్ అంబులెన్స్‌ల దందాను నిలువరించగలిగామని అయన చెప్పారు. కార్డియాలజీ, న్యూరాలజి ఓపి ప్రతిరోజూ ఉండేవిధంగా చేశామని ఆయన చెప్పారు. దీనివల్ల రోగులకు ఎంతో సౌలభ్యంగా కలుగుతుందని అయన అన్నారు. రక్త నిధి కేంద్రాన్ని ఆపరేషన్ థియేటర్ కు అందుబాటులో ఉంచామని అయన అన్నారు. మూడు ఆపరేషన్ థియేటర్లను అందుబాటులో ఉంచామని ఆయన అన్నారు. క్లిష్టమైన ఆపరేషన్లు విజయవంతంగా చేయడం లో ప్రత్యేక శ్రద్ధ చూపట్టినట్లు అయన అన్నారు. కిడ్నీ , లివర్ ఆపరేషన్లు, కార్డియో దొరసిక ఆపరేషను చేశామని అయన అన్నారు. ఆసుపత్రి లో రోగుల దాహార్తిని తీర్చడానికి మంచి నీటి కూలర్లను ఏర్పాటు చేశామని అయన అన్నారు. నవ జాతా శిశువు కేంద్రాన్ని కూడా ఆధునీకరించినట్లు అయన చెప్పారు. ఆర్ ఎఫ్ ఐ డి ని అందుబాటులోకి తీసుకుని వచ్చామని అయన వివరించారు. మహిళలు, పురుషుల కోసం ప్రత్యేక ఈ సి జి ని , కాలిన గాయాల కోసం వచ్చిన వారికి ప్రత్యేక వార్డు ను కేటాయించనునట్లు ఆయన చెప్పారు. నాలుగు కోట్ల తో సి టి స్కాన్ ను అందుబాటులోకి తీసుకుని వస్తున్నామని ఆయన చెప్పారు. ఆసుపత్రి ఆవరణ లో పరిసరాలను పరిశుభ్రం గ ఉంచడం లో ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు ఆయన చెప్పారు. ఈ ఏడాది ప్రయాణం లో ప్రతి ఒక్కరు సహకరించినందుకు ఆయన ధన్యవాదములు తెలిపారు.

ఎంహెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు-2024

ఎంట్రీలకు ఆహ్వానం

ప్రియమైన మిత్రులారా!



ప్రజాశక్తి దిన పత్రిక వ్యవస్థాపక సంపాదకులు మోటూరు హనుమంతరావు స్మృత్యర్థం పాత్రికేయ రంగంలో ఉత్తమ కృషి చేసిన జర్నలిస్టులను సత్కరించేందుకు ఎంహెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డును నెలకొల్పి రెండు దశాబ్దాలు దాటింది. కోవిడ్ కాలం మినహా ప్రతి యేటా క్రమం తప్పకుండా ఈ పురస్కారాన్ని ప్రజాశక్తి సాహితీ సంస్థ అందజేస్తూ వస్తున్నది. 2024 సంవత్సరానికి ఉత్తమ జర్నలిస్టు అవార్డు కోసం ఎంట్రీలను ఆహ్వానిస్తున్నది. సీనియర్ పాత్రికేయులు తెలకపల్లి రవి అధ్యక్షతన నాగార్జున యూనివర్సిటీ జర్నలిజం విభాగం అధిపతి ప్రొఫెసర్ జి అనిత, సీనియర్ జర్నలిస్టు నల్లి ధర్మారావుతో కూడిన త్రిసభ్య కమిటీ ఈ ఏడాది అవార్డు కోసం ఏదేని అంశంపై మానవాసక్తికర వార్తా కథనాలను ఎంట్రీలుగా ఆహ్వానించాలని నిర్ణయించింది. 2023 మే 1నుంచి 2024 జూన్ 18వ తేదీ వరకు తెలుగు దిన పత్రికల్లో ప్రచురితమైన మానవాసక్తికర కథనాలను మాత్రమే పంపాలి. ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన జర్నలిస్టులు ఎంట్రీలు పంపవచ్చు. ఎంట్రీతోపాటు ఇది నా సొంత రచన, ఎవరినీ అనుకరించినది కాదు అని స్వీయ ధ్రువీకరణ పత్రం జతచేసి పంపాలి. ఒక వ్యక్తి రెండు కథనాలకు మించి పంపకూడదు. తమ దృష్టికి వచ్చిన ఇతరుల కథనాలను ఎవరైనా సూచించవచ్చు కూడా. ప్రజాశక్తి సంస్థ జర్నలిస్టులు ఈ విభాగంలో పంపనవసరం లేదు. ఎంట్రీలు 2024 జులై 18 నాటికల్లా మాకు అందేట్లు చూడాలి. కవర్‌పై 'ఎం హెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు-2024 కోసం' అని స్పష్టంగా పేర్కొనాలి. ఇ-మెయిల్ ద్వారా కూడా పంపవచ్చు. అవార్డు విజేతకు 2024 ఆగస్టులో జరిగే ఎంహెచ్ స్మారకోపన్యాస సభలో జ్ఞాపిక, రూ.10 వేలు నగదు ఇచ్చి సముచిత రీతిలో సత్కరించడం జరుగుతుంది.

ఎంట్రీలు పంపాల్సిన చిరునామా

ప్రజాశక్తి సాహితీ సంస్థ,
ప్రజాశక్తి భవనం, అమరారెడ్డి కాలనీ,
తాడేపల్లి, గుంటూరు జిల్లా,
పిన్‌కోడ్-522501, ఇ మెయిల్
అడ్రస్: psmhaward@gmail.com

కార్యదర్శి

(ఎంవిఎస్ శర్మ)
ప్రజాశక్తి సాహితీ సంస్థ